


www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 37 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు సోమవారం సెప్టెంబర్ 14,2026 పేజీలు:12 వెల.10/-


## తెలంగాణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు: రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంతో విఘ్నాలు తొలగాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా ఆనందం, ఆరోగ్యంతో వర్ధిల్లాలని కోరారు. వేడుకల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, వివిధ జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ఏడాది గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని చెప్పారు.



## రోశయ్య దూరదృష్టితోనే మిగులు బడ్జెట్

- రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలి
- ఆర్థిక క్రమశిక్షణకు ఆర్యవైశ్యులు ప్రతీక
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన
- పేద ఆర్యవైశ్యులకూ భవనం ఉపయోగపడాలి
- నిర్మాణానికి పూర్తి సహకారం: సీఎం
- రాజకీయాల్లో ఆర్యవైశ్యులు వాటా సాధించాలి
- ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ముందుకు సాగాలి
- ఆవేశానికి ఆలోచన తోడైతే భవిష్యత్: రేవంత్
- విమర్శిస్తారు కానీ దూషించరు: రోశయ్యపై సీఎం

**హైదరాబాద్:**
మాజీ సీఎం రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్నారు. ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఆగర్భ శ్రీమంతులకే కాదు, పేద ఆర్యవైశ్యుల బిడ్డలకు కూడా ఈ భవనం ఉపయోగపడాలన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం భవిష్యత్ తరాలకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు.



## భారతీయ భాషలు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

- జాతీయ హిందీ దినోత్సవ శుభాకాంక్షలు
- భాషల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- భావితరాలకు భాషా వారసత్వాన్ని అందించాలి
- భాషలు ప్రజలను అనుసంధానిస్తాయి
- భాషా వైవిధ్యాన్ని గౌరవించాలి
- సౌభ్రాతృత్వానికి భాషలు వారధులు
- జాతీయ సమైక్యతకు భాషా వైవిధ్యం బలం
- గవర్నర్ శివప్రతాప్ శుక్లా వెల్లడి

**హైదరాబాద్:**
భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ భాషలు ప్రతిబింబాలని, అవి దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వానికి అమూల్యమైన ప్రతీకలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఈ నెల 14 వ తేదీన జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. హిందీతో పాటు భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం ద్వారా మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భాషలు ప్రజలను అనుసంధానిస్తూ పరస్పర అవగాహన, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం ద్వారా జాతీయ సమైక్యత మరింత బలోపేతం అవుతుందని గవర్నర్ ఆకాంక్షించారు.



## ప్రభుత్వ ఇళ్ల కోసం దళారులను నమ్మి డబ్బులివ్వొద్దు: పి.వి. గౌతం

**హైదరాబాద్:**
ఇందిరమ్మ ఎల్‌ఐజీ ఇళ్ల లబ్ధిదారులకు ఈ వారంలో మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ పి.వి. గౌతం తెలిపారు. లాటరీలో ఎంపికైన 7,340 మందిలో 6,643 మంది క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ఇప్పటివరకు 5,521 మంది అర్హులుగా నిర్ధరణ అయినట్లు చెప్పారు. క్యూర్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మధ్యవర్తుల ప్రమేయం ఉండబోదని, ప్రభుత్వ ఇళ్ల కోసం దళారులను నమ్మి డబ్బులు ఇవ్వొద్దని ఆయన కోరారు.



## లోన్ యాప్స్ వేధింపులు.. సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**హైదరాబాద్:**
లోన్ యాప్స్ వేధింపులు భరించలేక సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. బోరబండ పోలీసులు తెలిపిన మేరకు.. ఇందిరానగర్‌లో నివసించే గద్దె పవన్ (30) నగరంలో సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

## కాంగ్రెస్‌ను వీడేది లేదు




- రాహుల్‌ను ప్రధాని చేయడమే లక్ష్యం
- పదవులు వస్తాయి.. పోతాయి
- మాట కోసం నిలబడతాం
- కృతజ్ఞత మా రక్తంలోనే ఉంది
- సురేఖకు 'సారీ' చెప్పే ప్రసక్తే లేదు
- పదవి పోయినా.. సిద్ధాంతం వీడం
- ఎలా బతికామన్నదే ముఖ్యం

## వరంగల్ తూర్పు టికెట్ నాదే




- మళ్లీ గెలిచి మంత్రి అవుతా
- కాంగ్రెస్‌లోనే పుట్టాం.. కాంగ్రెస్‌లోనే ఉంటాం
- పార్టీ మారేది లేదు
- బర్తరఫ్‌పై బాధలేదు.. అకారణ తొలగింపే బాధ
- అధిష్ఠానం నుంచి ఫోన్లు వచ్చాయి
- మళ్లీ కాంగ్రెస్ నుంచే పోటీ చేస్తా
- కార్పొరేషన్‌లో 25 డివిజన్లు గెలుస్తాం
- ప్రజల మధ్యే ఉంటాం.. సేవ చేస్తాం
- విలువలు లేని రాజకీయాలు చేస్తున్నారు: కొండా

## కేటీఆర్ పీఏ, పీఆర్వోకు నోటీసులు

- రేపు ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు
- గేట్ నంబర్--3 ఘటనపై కేసు
- మహేందర్‌రెడ్డి, మహేష్‌పై కేసు నమోదు
- ఇద్దరికీ హైకోర్టు మధ్యంతర బెయిల్
- విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశం
- కోర్టు ఆదేశాల మేరకే పోలీసుల నోటీసులు



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోకు సైఫాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. 2026 సెప్టెంబర్ 14న ఉదయం 10 గంటలకు స్టేషన్ కు రావాలని నోటీసులు పంపించారు.



## దళితులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

2 లో

- ఇందిరాపార్క్ వద్ద దళిత ఆత్మగౌరవ మహాధర్నా
- ఎర్రవల్లి 'శుద్ధీకరణ' ఘటనపై నిరసన
- ఘటనపై నిష్పాక్షిక విచారణకు డిమాండ్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- స్పీకర్‌పై వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలి
- అంటరానితనాన్ని ఉపేక్షించొద్దు: కోదండరాం
- పసుపు నీళ్లతో శుద్ధి చేయడాన్ని సమర్థిస్తున్నారా?: సామేలు
- దళితులను చిన్నచూపు చూసేవారికి కఠిన శిక్ష: శ్రీనివాసరెడ్డి

ఎర్రవల్లి ఘటనను నిరసిస్తూ మాల--మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ దగ్గర దళిత ఆత్మగౌరవ మహాధర్నా నిర్వహించారు. 2026 సెప్టెంబర్ 13న దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు పలువురు రాజకీయ, మేధోప్రముఖులు హాజరయ్యారు. దళితులు వెళ్లిన మార్గంపై పసుపు నీళ్లు చల్లి శుద్ధీకరణ చేశారన్న ఆరోపణలపై ఆందోళన చేపట్టారు.

## 'మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి'

- మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలి
- ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్, సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్:**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్, సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ గద్వాల విజయలక్ష్మి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.






## వర్షాల నేపథ్యంలో గణేశ్ మండపాలపై జాగ్రత్తలు

- మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి
- భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రతా చర్యలు
- భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి
- హిందువుల ఐక్యతకు గణేశ్ ఉత్సవాలు ప్రతీక
- సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి
- తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష
- ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలి




**హైదరాబాద్:**
వినాయక చవితి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గణేశ్ ఉత్సవాలు హిందువుల ఐక్యతా స్ఫూర్తికి, భక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. హిందువులంతా సంఘటితంగా ఉంటూ ఆనందోత్సవాలతో గణేశ్ ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గణేశ్ మండపాల నిర్వహణలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బండి సంజయ్ సూచించారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం సెప్టెంబర్ 14,2026

www.trinetnews.com

# దళితులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

మొదటిపేజీ తరువాయి
స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీల వ్యాఖ్యలు, ఎర్రవల్లి శుద్ధీకరణ ఘటనల విషయంలో దళితులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి పూర్తి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు బూతులు తిట్టడం పై మాల-మాదిగ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్ రెడ్డి.. స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

దళితుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణపై మహాధర్నాలో చర్చ జరిగింది. సంక్షేమ పథకాల అమలు, దళితుల సమస్యలపై చర్చించారు. మాల ఉద్యమ నేత జి. చెన్నయ్య మాల, మాదిగ ఉద్యమ నేత మేడి పాపయ్య ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.

### అసెంబ్లీ ముందు జరిగిన ఘటన రాజ్యాంగ వ్యతిరేకం: ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం

అసెంబ్లీ ముందు జరిగిన సంఘటన కేవలం ఒక కులానికి సంబంధించింది కాదన్నారు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటన అని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 15 కి ఇది వ్యతిరేకమని అన్నారు.

అస్పృశ్యతని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. అంటరానితనం అంటే కేవలం మనుషులని భౌతికంగా కించపరచడమే మాత్రమే కాదన్నారు. మాటలపరంగా కించపరిచిన అది చాలా అన్యాయం చేసినట్టేనని అన్నారు. స్పీకర్ స్థాయిలో ఉన్న మనిషిని అలాంటి మాటలు అంటే కిందిస్థాయి మనుషులను పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. నిరసన తెలపడానికి కేసీఆర్ ఫామ్ హౌస్ దగ్గరికి వెళితే... అక్కడ జరిగిన ఘటన శోచనీయమన్నారు. స్పీకర్ పై చేసిన వ్యాకలు ఎవరు ఉపేక్షించేవి కాదన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు మేలుకోవాలని సూచించారు.

### పసుపు నీళ్లతో శుద్ధి చేయడాన్ని కెసిఆర్ సమర్థిస్తున్నారా? ఎమ్మెల్యే సామేలు

దళితులు అడుగుపెట్టిన భూమిని పసుపు నీళ్లతో శుద్ధి చేయడాన్ని కెసిఆర్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. కేసీఆర్ మౌనం స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యల్ని సమర్థించడమైనా? అని ప్రశ్నించారు. దళితుల కోసం ఏ పని చేసినా బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అందుకే మాదిగ-మాల ఉపకలాల ఐక్యత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దళిత నేతలపై జరిగిన అన్యాయాన్ని బి.జె.పి. నేతలు ఎందుకు ప్రశ్నించట్లేదని అన్నారు.

### దళితులను చిన్నచూపు చూసే వారికి కఠిన శిక్ష పడాలి: శ్రీనివాసరెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్

దళితులను చిన్నచూపు చూసే వారికి కఠిన శిక్ష పడాలని అన్నారు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి. స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు ఎవరు సహించేది కాదన్నారు. దీ=ూ పార్టీ కూడా ఆ వ్యాఖ్యలను సహించకూడదన్నారు.

దళితులు అడుగుపెట్టిన భూమిని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అంటే... మనం నిజంగా ప్రజాస్వామ్యంలో ఉన్నామా? అని ప్రశ్నించారు. పార్టీ నాయకత్వం క్షమాపణ చెప్పాల్సింది పోయి... దళితులు వెళ్లిన భూమిని పసుపు నీళ్లతో కడిగారని.. ఇంతకన్నా క్రూరమైన చర్య ప్రజాస్వామ్యంలో ఉండదన్నారు.

దళితులను చిన్నచూపు చూసే వారికి కఠిన శిక్ష పడాలని.. దళితుల ఐక్యత ఉంటే అందరి పని పట్టొచ్చునని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మీ బలమేంటో చూపించవచ్చుని సూచించారు.

## లోన్ యాప్స్ వేధింపులు.. సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి
పవన్ తన అవసరాల కోసం దాదాపు రూ.10లక్షలను యాప్స్‌లో రుణం తీసుకున్నాడు. సకాలంలో చెల్లించలేక మనస్తాపం చెందాడు. శనివారం తెల్లవారుజామున వాష్‌రూంలో షవర్‌కు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు: కొండా మురళి

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి అన్నారు. కొండా సురేఖ ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన తర్వాత తొలిసారిగా వరంగల్‌లో పార్టీ కార్యకర్తలతో కొండా దంపతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ... కొండా సురేఖను గెలిపించడంలో రాహుల్‌గాంధీ పాత్ర ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు. "పదవులు ఇవాళ వస్తాయి.. రేపు పోతాయి. కానీ, మాట కోసం నిలబడతాం. కృతజ్ఞత అనేది మా రక్తం, మా కుటుంబంలో ఉంది. కొండా సురేఖను సారీ అని ఒక్క మాట చెప్పమన్నారు. పదవి ఉంటే ఉండనీ .. పోతే పోనీ అని నా భార్య సారీ చెప్పలేదు. ఎన్ని రోజులు బతికామన్నది కాదు.. ఎలా బతికామన్నది ముఖ్యం" అని కొండా మురళి అన్నారు.

## కేటీఆర్ పీఏ, పీఆర్వోకు సైఫాబాద్ పోలీసుల నోటీసులు

మొదటిపేజీ తరువాయి
అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గేట్ నంబర్--3 ఘటనపై మహేందర్ రెడ్డి, మహేష్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే వీరికి హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశించింది.తదుపరి ఆదేశాల వరకు కఠిన చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పోలీసులకు సూచించింది. కోర్టు ఆదేశాలు ఇచ్చిన క్రమంలో విచారణకు నోటీసులు జారీ చేశారు సైఫాబాద్ పోలీసులు.

## రోశయ్య దూరదృష్టితోనే మిగులు బడ్జెట్

మొదటిపేజీ తరువాయి
ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారని.. పేదరికం ఉన్నా కడుపులో దాచుకుంటారని కొనియాడారు.
"గతంలో సీఎంలు ఎంత మంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉండేవారు. సుదీర్ఘకాలం నేను రాజకీయాల్లో రాణిస్తానని ఆయన గుర్తించారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పేవారు. ఆవేశానికి ఆలోచన తోడయితే.. భవిష్యత్ ఉంటుందని సలహా ఇచ్చారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ, దూషించరు. హైదరాబాద్‌తోనే నా అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య ఎప్పుడూ చెప్పేవారు. అందుకే ఆయన విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించాం. ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. ఆర్థిక లావాదేవీల్లో సలహాల కోసం వారినే అడుగుతారు. ఆర్యవైశ్యులంతా కలిసికట్టుగా ఉండి రాజకీయాల్లో మీ వాటా సాధించుకోవాలి" అని సీఎం అన్నారు.

## 'మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి'

మొదటిపేజీ తరువాయి
విఘ్నాలను తొలగించి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు.
వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమె కోరారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పండుగను పర్యావరణహితంగా నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల వద్ద భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు.
గణనాథుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని గద్వాల విజయలక్ష్మి ఆకాంక్షించారు.

## వర్షాల నేపథ్యంలో గణేశ్ మండపాలపై జాగ్రత్తలు

మొదటిపేజీ తరువాయి
భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులను నిర్వహించాలని అన్నారు. హిందూ పండుగలను ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బండి సంజయ్ పేర్కొన్నారు. ధర్మాన్ని కాపాడుతూ సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా గణేశ్ ఉత్సవాలను జరుపుకుంటూ భక్తిపారవశ్యంతో వినాయకుడిని కొలుద్దామని అన్నారు.
విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని బండి సంజయ్ ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లోని కష్టాలు, విఘ్నాలు తొలగిపోయి ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.
గణనాథుడి ఆశీస్సులతో తెలంగాణ మరింత సుభిక్షంగా ఉండాలని బండి సంజయ్ ఆకాంక్షించారు. ప్రతి గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాలని, ప్రజల కష్టాలు తొలగిపోయి ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని, గణనాథుడి ఆశీస్సులతో

## వరంగల్ తూర్పు టికెట్ నాదే.. మళ్లీ గెలిచి మంత్రి అవుతా: మాజీ మంత్రి కొండా సురేఖ కామెంట్స్

మొదటిపేజీ తరువాయి
పార్టీ మారుతుందనే ఊహాగానాలను తోసిపుచ్చారు మాజీ మంత్రి కొండా సురేఖ. తాము కాంగ్రెస్ లోనే పుట్టాం.. కాంగ్రెస్ లోనే ఉంటామని అన్నారు. 2026 సెప్టెంబర్ 13న వరంగల్ లోని ఎంకే నాయుడు హాల్ లో వరంగల్ తూర్పు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు కొండా దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడిన కొండా సురేఖ.. వరంగల్ తూర్పు టికెట్ తనదేనని.. మళ్లీ గెలిచి మంత్రినవుతానని ధీమా వ్యక్తం చేశారు.
పదవి అలంకారం మాత్రమేనని చెప్పిన కొండా సురేఖ.. మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయినందుకు బాధలేదని.. కానీ అకారణంగా తొలగించడమే తనను బాధించిందని కార్యకర్తల సమావేశంలో అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఫోన్లు వచ్చాయని.. ఎటూ వెళ్లవద్దని అన్నారని చెప్పారు. రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తే గెలిచాను.. మళ్లీ కాంగ్రెస్ నుంచే పోటీచేసి గెలుస్తానని ఈ సందర్భంగా చెప్పారు.

తనను బర్తరఫ్ చేయడం కాంగ్రెస్ అధిష్టానానికి ఇష్టం లేదని.. కొండా మురళీకి పదవి ఇస్తామన్న సంకేతాలు వచ్చాయని అన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్రలో మొట్టమొదటిసారిగా మాట్లాడింది తానేనని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తనకు మంత్రి పదవి వచ్చిందని.. తనకు ఇచ్చిన మూడు శాఖల్లో ఎక్కడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు.

ప్రజల మధ్యే ఉంటాము, ప్రజలకు సేవచేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 25డివిజన్ లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. టీవీ కథనాలు ఊహాత్మక కథనాలన్నీ అబద్ధమేనని ఈ సందర్భంగా అన్నారు. తాము ఏ పార్టీలోకి వెళ్లబోమని.. కాంగ్రెస్ లో పుట్టాము, కాంగ్రెస్ లోనే ఉంటామని చెప్పారు. గతంలో కొన్ని పరిస్థితుల వల్ల పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఈ పార్టీలో గెలిచి ఆ ఆపార్టీలో చేరే అనైతిక రాజకీయాలు చేయలేదని చెప్పారు.

సోకాల్డ్ నేతలు విలువలు లేని రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యపై పరోక్షంగా విరుచుకుపడ్డ కొండా సురేఖ. కార్పొరేటర్ గా కూడా గెలువలేని సారయ్య తనను రాజీనామా చేయమంటున్నాడని విమర్శించారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.
తనను బర్తరఫ్ చేసిన రోజు అల్లర్లు చేయాలా అని అభిమానులు అడిగారని.. కానీ తాము వద్దన్నట్లు గుర్తు చేశారు. తమ ఆదేశాలు పాటించిన అభిమానులు, కార్యకర్తలకు ధన్యవాదాలు చెప్పారు. పదవులు వస్తాయి, పోతాయి.. తమకు అండగా ఉన్న కార్యకర్తలకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా చెప్పారు.
గతంలో ఓ నాయకుడిని నమ్ముకుంటే అండగా ఉండే వారు కానీ ఇప్పుడు రాజకీయాల్లో అలాంటి పరిస్థితి లేదన్నారు. నమ్ముకున్న వైఎస్ కోసం తను మంత్రిపదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడే జిల్లా గుంటనక్కలు వెంటబడ్డాయని విమర్శించారు. అప్పటి మంత్రి బస్వరాజు సారయ్యను ఓడించేందుకు కేసీఆర్ తమకు వరంగల్ టికెట్ ఇచ్చారని స్పష్టం చేశారు. సారయ్య కుటుంబం ఇంకా భూకబ్జాలు, వసూళ్లకు పాల్పడుతోందని అన్నారు. పరకాల విడిచిపెట్టగానే పరకాలలో బీఆర్ఎస్ నేత ధర్మారెడ్డి పాగా వేసి కోట్లాది

## ప్రధాని మోదీని కలిసిన స్కూల్ ఫ్రెండ్..



మొదటిపేజీ తరువాయి
ప్రధాని నరేంద్ర మోదీని ఆయన చిన్ననాటి స్నేహితుడు అస్గర్‌అలీ వోహ్రా ఇటీవల కలిశారు. భాజపా ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు సంబంధించిన బిల్డర్లు నకిలీ పత్రాలను ఉపయోగించి తన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ఆయన మోదీతో చెప్పుకొని వాపోయారు. ఎన్నో దశాబ్దాలుగా తన భూమి కోసం పోరాటం చేస్తున్నా.. న్యాయం జరగకపోవడంతో ప్రధానిని ఆశ్రయించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వోహ్రా గుజరాత్‌లోని వడ్నగర్‌లోని బీఎన్ హైస్కూల్ లో చదువుకునే సమయంలోనే మోదీ కూడా అదే పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్‌లోని భయందర్ ఈస్ట్‌లోని నవ్‌ఘర్ రోడ్డులో ఉన్న సుమారు 2,810 చదరపు మీటర్ల భూమిని 1989లో వోహ్రా కొనుగోలు చేశారు. 2011లో కొందరు బిల్డర్లు నకిలీ పత్రాలు తయారు చేసి, తన భూమిని రెండు భాగాలుగా విభజించారు. అందులో ఒక భాగాన్ని బిల్డర్స్ తమ పేరు మీద బదిలీ చేయించుకోగా.. మరో భాగాన్ని సెవెన్ ఎలెవెన్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ పేరుకు చెందినదిగా నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ సంస్థకు భాజపా ఎమ్మెల్యే నరేంద్ర మెహతాతో సంబంధం ఉంది. దీంతో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. 2015లో ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా దాదాపు 11ఏళ్ల తర్వాత తాజాగా (2026) లో ఈ కేసులో కోర్టుకు నివేదిక సమర్పించిందని అన్నారు. తీరా చూస్తే.. 2025లో నిందితులు తనపై ఎదురు కేసు పెట్టినట్లు తెలిసిందని వాపోయారు. దీంతో మరోదారి లేక తన చిన్ననాటి స్నేహితుడైన మోదీతో తన బాధను తెలియజేయడానికి ప్రధాని నివాసానికి వచ్చినట్లు తెలిపారు. రాజకీయ నేతల బెదిరింపుల వల్లే అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోవట్లేదని.. దీనిపై సీబీఐతో విచారణ జరిపించి, తనకు న్యాయం చేయాలని వోహ్రా మోదీని కోరారు. మోదీ ఆయనకు న్యాయం జరుగుతుందని ధైర్యం చెప్పారు. ఈ నేపథ్యంలో వోహ్రాకు సంబంధించిన భూవివాదంపై ఈనెల 16న కోర్టులో విచారణ జరగనుందని అధికారులు వెల్లడించారు.

## సీఎం పదవికి రాజీనామా చేస్తున్నా: ప్రభుత్వంపై అభిజీత్ వ్యంగ్యాస్త్రాలు



మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం గిరిజన కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కు ఇన్‌ఫ్లుయెన్సర్ల నుంచి అవహేళనలు ఎదురయ్యాయి. ఆ ఘటనపై దీప్కే స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం పై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కొందరు వ్యక్తులు తనను ముఖ్యమంత్రిగా భావించి, విమర్శించారని అన్నారు. అందుకుగానూ పిల్లల మరణాలకు నైతిక బాధ్యత వహిస్తూ.. మధ్యప్రదేశ్ సీఎంగా రాజీనామా చేస్తున్నా'నంటూ సోషల్ మీడియాలో పోస్ట్‌లో పేర్కొన్నారు. 'నేను తక్షణమే మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నా. రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రధాని మోదీజీకి ధన్యవాదాలు. అయితే, ఆ బాధ్యతను నిర్వర్తించడంలో నేను పూర్తిగా విఫలమయ్యాను. బాలాఘాట్‌లో 30మందికి పైగా గిరిజన పిల్లల మరణాల తర్వాత, ఈ పదవిలో కొనసాగడానికి నా అంతరాత్మ అంగీకరించట్లేదు""బాధిత కుటుంబాలకు రూ.2లక్షల నష్టపరిహారం ఇస్తామని మొదట ప్రకటించాం. పిల్లల మరణాలను ప్రశ్నిస్తూ.. గిరిజన వర్గాలు నిరసన చేపట్టడంతో ఆ పరిహారాన్ని రూ.4లక్షలకు పెంచాము. అదే చనిపోయిన పిల్లలు ఎమ్మెల్యేల పిల్లలై ఉంటే ఇంతే మొత్తాన్ని చెల్లించేవారిమా? చిన్నారుల మరణానికి కారణమైన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవడంలోనూ ప్రభుత్వం విఫలమైంది. బాలాఘాట్ గిరిజనులకే కాకుండా రాష్ట్రంలోని గిరిజనులందరికీ నేను అన్యాయం చేశాను. అందువల్లే ఈ పదవిలో కొనసాగే నైతిక హక్కు నాకు ఉందని భావించట్లేదు' అని దీప్కే సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

## 2029 నాటికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉమ్మడి పౌరస్మృతి: షా

ఉమ్మడి పౌరస్మృతి అంశంపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 నాటికి భాజపా నేతృత్వంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో యూసీసీని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మతంతో సంబంధం లేకుండా పౌరులందరికీ వివాహం, విడాకులు, వారసత్వం, దత్తత వంటి వ్యక్తిగత విషయాల్లో ఒకే రకమైన చట్టాన్ని వర్తింపజేసేందుకు ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతిని ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అమల్లోకి తీసుకొచ్చామని అమిత్‌షా చెప్పారు. 2029 నాటికి 21 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు.దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదం పట్ల ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశామన్నారు. 2014కు ముందు అవినీతి, వారసత్వ రాజకీయ యుగం రాజ్యమేలాయన్నారు. భాజపా దాన్ని పూర్తిగా మార్చివేసి, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు. ఐదు బలహీన ఆర్థిక వ్యవస్థల జాబితా నుంచి దేశాన్ని ఐదు అగ్ర దేశాల జాబితాలోకి చేర్చామని చెప్పారు. ఈ సందర్భంగా ఈ ఏడాది తొలి త్రైమాసికంలో నమోదైన 7.8% జీడీపీ వృద్ధిని ప్రస్తావించారు. దేశ అంతర్గత భద్రతకు సవాళ్లు విసురుతూ వస్తున్న ఆర్టికల్ 370, నక్సలిజం, ఈశాన్య రాష్ట్రాల్లో అశాంతి వంటి సమస్యలను తమ ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని తెలిపారు. ప్రజాసేవలో ప్రధాని మోదీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్'ను చేపట్టనున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు.

# ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది

**ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదు..**
**తాను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే**
**సీఎం రేవంత్ రెడ్డి**





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13 :** కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్యవైశ్యులు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆర్యవైశ్యుల్లో చాలామంది పేదలున్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్టపడలేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషినే..గ్రామంలో ఎంత పేదవాడు పోయినా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరుల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్ లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,
ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు అవి వ్యవసాయం, వ్యాపారం చెప్పారు. మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారని గుర్తు చేశారు. జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యనే అని గుర్తు చేశారు. రోశయ్యకు అవకాశం, గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సీఎం అన్నారు. శాసనమండలిలో దూకుడుగా తాను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తావని ఆశీర్వదించారని సీఎం చెప్పారు.

**నన్ను ముందు గుర్తించింది రోశయ్య..**

రోశయ్య విమర్శించే వారు కాదు, తిట్టే వారు కాదు.. రోశయ్య చురకలు వేసేవారని, రాష్ట్రం విడిపోయినా రోశయ్య గౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. రోశయ్య విగ్రహం ఏర్పాటు పైన కొంతమంది విమర్శలు చేశారని సీఎం అన్నారు.
నాలుగు దశాబ్దాల క్రితమే తాను హైదరాబాద్‌కు వచ్చాను.. మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య అన్నారని సీఎం గుర్తు చేశారు. ఆయన మాటలను గౌరవించి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఆర్యవైశ్యులను వివిధ ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలుస్తారని, ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కరు మహాత్మా గాంధీ అని, ప్రపంచంలో ఏ దేశం పోయినా మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరన్నారు. భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ అని సీఎం కొనియాడారు. ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణం సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని, పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని సీఎం చెప్పారు. దేశ సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలు ఇస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారని సీఎం గుర్తు చేశారు.

**ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదు..**

పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగపడాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుందని, తాను మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తానని సీఎం తెలిపారు. ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి, కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించమన్నారు. ఆర్యవైశ్యులకు ముందు చూపు, జాగ్రత్త వాళ్ల డీఎన్ఏలోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, ఎమ్మెల్యే లు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, బండారి లక్ష్మారెడ్డి ,ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగా రెడ్డి, నవీన్ యాదవ్, ఎంఎల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, మాజీ ఎంపీ మధు యాష్కీ, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ టవర్స్ ఎల్ఐజీ

**ఇళ్ల లబ్ధిదారులకు ఈ వారంలోనే కేటాయింపు పత్రాలు**
**6,643 మంది క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి --**
**5,521 మంది అర్హులుగా నిర్ధారణ**
**బ్రోకర్లు, మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దు: వి.పి. గౌతమ్**







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:** ఇందిరమ్మ టవర్స్ ఎల్ఐజీ గృహాల లక్కీ డ్రా ద్వారా మొత్తం 7,340 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, వారిలో ఇప్పటివరకు 6,643 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తికాగా, 5,521 మంది అర్హులుగా నిర్ధారించబడ్డారని తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ అండ్ హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు. మిగిలిన అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలనను కూడా ఈ వారంలోనే పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా నిర్ధారించబడిన లబ్ధిదారులకు ఈ వారంలోనే అధికారిక కేటాయింపు పత్రాలు (అలాట్మెంట్ లెటర్స్ ) జారీ చేస్తామని తెలిపారు. లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయించబడుతుందా లేదా అనే ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలన మరియు అర్హత నిర్ధారణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.
ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్లు, మధ్యవర్తులు ఇల్లు మంజూరు చేయిస్తామని లేదా అధికారులతో మాట్లాడి సహాయం చేస్తామని చెబుతూ అమాయక లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. "గృహాల కేటాయింపు ప్రక్రియలో బ్రోకర్లు, మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో డబ్బులు చెల్లించవద్దు. గృహాల కేటాయింపు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశించిన అర్హతలు మరియు అధికారిక ప్రక్రియ ఆధారంగానే జరుగుతుంది" అని వి.పి. గౌతమ్ స్పష్టం చేశారు. గృహానికి సంబంధించిన మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, చెల్లింపు గడువు, ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు. కేటాయింపు పత్రంలో పేర్కొన్న అధికారిక బ్యాంకు ఖాతాకు మాత్రమే నిర్ణీత మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. ఇతర వ్యక్తులు తెలిపే ఖాతాలకు లేదా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు జమ చేయవద్దని హెచ్చరించారు. ఇల్లు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
లబ్ధిదారులు గృహాల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ ్స్ట్రష్ట్రవ్.వశ్రీఖఅస్త్రుఖఙ.స్త్రశీజ.అఅ??ను సందర్శించవచ్చు లేదా కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారికంగా జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే విశ్వసించాలని వైస్ ఛైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

## పనులు చేయకుండానే బిల్లులు క్లెయిమ్

**ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం**




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:** జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగంలో అక్రమాలు రోజురోజుకూ పరాకాష్టకు చేరుతున్నాయి. ఒకవైపు బల్దియా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంటే, మరోవైపు కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధుల మళ్లింపునకు పాల్పడుతున్నారు. పనులు చేయకుండానే బిల్లులు క్లెయిమ్ చేయడం, ఒకే పనికి రెండుసార్లు చెల్లింపులు జరపడమే తాజాగా వెలుగుచూసింది. ఈ వ్యవహారాలపై పలు ప్రజాసంఘాలు, నగరవాసులు 'కమిషనర్ నిలదీస్తున్నారు.ఆజంపురా పనులు ఓల్డ్ మలక్ పేట చార్మినార్ జోన్ పరిధిలోని వార్డు నెంబర్ 28 ఆజంపురాలో చేపడుతున్నట్లు చూపిస్తూ మంజూరు చేసిన బాక్స్ డ్రెయిన్ పనులను వార్డు నెంబర్ 26 ఓల్డ్ మలక్ పేట లో చేపట్టి, బిల్లులు క్లెయిమ్ చేసిన అక్రమాలు బహిర్గతం అయింది. దీనిపై
జీహెచ్ఎంసీ విజిలెన్స్ విభాగం తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలంటూ చార్మినార్ ఇంజినీరింగ్ వింగ్ కు విజిలెన్స్ అధికారులు లేఖ రాశారు. గతంలో ఐఎస్ సదన్ డివిజన్లో రూ.10 లక్షల రోడ్డు పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేయగా, నాటి కమిషనర్ విచారణ జరిపించి ఒక ఇంజినీరన్ను సస్పెండ్ చేయడమే కాక, మరొకరిని తొలగించి కాంట్రాక్టర్పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. అయితే, ప్రస్తుత అక్రమాలపై అలాంటి కఠిన చర్యలు కొరవడ్డాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవలే ఫైనాన్షియల్ అడ్వైజరీ వింగ్లో ఒకే పనికి రెండుసార్లు బిల్లులు చెల్లించిన వ్యవహారం కలకలం రేపింది. దాదాపు రూ.100 కోట్ల వరకు డబుల్ బిల్లుల చెల్లింపులు జరిగినట్లు ప్రచారం జరగగా, డబుల్ చెల్లింపులు జరిగిన మాట వాస్తవమేనని కమిషనర్ అంగీకరించినట్లు విశ్వసనీయం సమాచారం..ఈ భారీ స్కాంలో ఫైనాన్షియల్ అడ్వైజర్ను మాతృశాఖకు సరెండర్ చేయడంతోనే సరిపెట్టారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐఎస్ సదన్ ఘటన మాదిరిగా బాధ్యుల నుంచి నిధుల రికవరీకి ఆదేశించకపోవడం, క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పనుల నాణ్యతను తనిఖీ చేయాల్సిన 'క్వాలిటీ సెల్' విభాగం జీహెచ్ఎంసీలో ఉందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

## బి స్మార్ట్ బీబీనగర్ మండల అధ్యక్షులుగా కోణార్క్ రావు

**నియామక పత్రం అందించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలందర్ రెడ్డి**



**యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 13(ట్రైనెట్ న్యూస్):** బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్లో మండల నూతన కమిటీ అధ్యక్షులుగా ఆకుల కోణార్కరావు ప్రధాన కార్యదర్శిగా కాశీ విశ్వనాథ్ ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రాన్ని అందజేసి, శాలువాతొ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్ పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని వారికి అండగా ఉండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎన్నికైన మండల అధ్యక్షులు మాట్లాడుతు నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని ప్రైవేటు పాఠశాలల సమర్థవంతంగా నిర్వహించేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి చిట్టిబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల బసవ రెడ్డి ,జిల్లా కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, వివిధ పాఠశాల కరెస్పాండంట్లు మల్లగారి శ్రీనివాస్,సత్యనారాయణ,
మల్లేశం, శ్రీనివాసులు, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**ఉజ్వల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ**



**హైదరాబాద్, కాచిగూడ ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 13:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణాన్ని పరిరక్షించే ఉద్దేశంతో ఉజ్వల సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చింది. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా నివారించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా బాగ్ అంబర్ పేటలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరం సంస్థ అధ్యక్షురాలు ఎం. లక్ష్మీ మాట్లాడుతూ.. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. "మట్టి వినాయకులను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్లాస్టిక్, రసాయనాల వాడకాన్ని తగ్గించి ప్రకృతి సిద్ధమైన మట్టి విగ్రహాల పూజను ప్రోత్సహించన్నారు.
కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జలమండలి 24 గంటల్లో ముగ్గురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మృతి

**-ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి**
**-- తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి**
**మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**
**తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, జలమండలి ఉద్యోగ నాయకుడు బాలకృష్ణారెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13 :** జలమండలి (వాటర్ వర్క్స్)లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితులు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని, ఉద్యోగ భద్రత లేకుండా తీవ్రమైన పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం, జలమండలి యాజమాన్యం తక్షణమే దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ
డిమాండ్ చేసింది. 24 గంటల వ్యవధిలో ముగ్గురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మృతి చెందడం అత్యంత విషాదకరమైన, ఆందోళన కలిగించే ఘటన అని జేఏసీ పేర్కొంది. వరుసగా ఉద్యోగుల మృతులు సంభవిస్తున్న నేపథ్యంలో, వారి కుటుంబాలను ఆదుకోవడంతో పాటు, జలమండలిలో పనిచేస్తున్న వేలాది మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పని పరిస్థితులు, ఉద్యోగ భద్రత, జీతాల చెల్లింపులు, పని ఒత్తిడి తదితర అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని జేఏసీ అధ్యక్షుడు
పులి లక్ష్మయ్య, జలమండలి ఉద్యోగ నాయకుడు బాలకృష్ణారెడ్డి లు డిమాండ్ చేశారు. నేరేడ్‌మెట్--మౌలాలి ప్రాంతానికి చెందిన శ్రీహరి, పెద్దాపూర్‌కు చెందిన వినయ్, అలాగే అంత్యక్రియలు పూర్తికాకముందే మరో మీటర్ రీడింగ్ లో కుత్బుల్లాపూర్ లో పనిచేస్తున్న కిరణ్ గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదకరమని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి మృతిని జీర్ణించుకోకముందే మరొకరి మృతి సంభవించడం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని తెలిపారు. మృతి చెందిన వారిలో ఇద్దరు మీటర్ రీడర్లు ఉన్నారని, ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడి, పని పరిస్థితులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు కాగా ఈ మృతులకు పని ఒత్తిడే ప్రత్యక్ష కారణమని ముందస్తుగా నిర్ధారించకుండా, సమగ్ర విచారణ ద్వారా వాస్తవ కారణాలను వెలుగులోకి తీసుకురావాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీతాఫల్ మండిలో మట్టి గణపతుల పంపిణీ..

**భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని గండికోట కుమార్ పిలుపు..**



**సీతాఫల్ మండి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13 :** పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సీతాఫల్మండి డివిజన్ లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి, వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ మెంబర్ గండికోట కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతిని కాపాడుకుంటూ భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సతీష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేట్రేగిపోతున్న ఎక్సైజ్ కమిషనర్ అవినీతి అక్రమాలు

**ప్రభుత్వ నిబంధనలకు పాతర... కాసులు ఇచ్చిన వారికి పోస్టింగ్స్**
**గంజాయి కేసులోనూ కమీషనర్ నాటకాలు...!**
**కోటి రూపాయలిస్తే కోర్టును మోసం చేసిన వారిని కాపాడటమేనా?**
**ఒక్క గంజాయి కేసు.. పంచనామా ఫోర్జరీలు.. కోట్ల రూపాయల బదలాయింపు**
**ఈగల్ టీంలు పెట్టినా.. ఈ అవినీతి రాబందుల నుంచి రక్షణ ఏదీ?**
**- ఎక్సైజ్ కమిషనర్ తీరుపై రాచాల యుగంధర్ గౌడ్ ధ్వజం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:
ఇటీవల ఎక్సైజ్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచాల మాట్లాడుతూ, రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తీవ్ర అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతని అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆయనను రాష్ట్రం నుంచి సాగనంపాలని డిమాండ్ చేశారు.
ఇటీవల జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ , డబ్బులు ఇచ్చిన వారికే మంచి పోస్టింగ్స్ ఇచ్చారని విమర్శించారు. ఆయా పోస్టులను ఒక్కో పోస్టుకు



రూ. 30 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు ముడుపులు తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన ఆరోపించారు.
ఈ అవినీతి బాగోతంలో కమిషనర్ తో పాటు మంత్రి సహాయకులు, గతంలో పనిచేసిన కొందరు ఉన్నతాధికారులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి రూ.కోట్లు దండుకున్నారని మండిపడ్డారు.
దీంతోపాటు ఖమ్మం జిల్లా భద్రాచలంలో ఏసీ ఎన్ఫోర్స్ మెంట్ ఒక గంజాయి కేసును పట్టుకొని పంచనామా రిపోర్టుతో సహా ఇద్దరు నిందితులను సీఐకి అప్పగిస్తే, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇచ్చిన పంచనామాను సీఐ చింపేసి, ఇద్దరు నిందితుల్లో ఒక్కరినే చూపించి అధికారుల సంతకాలను తానే ఫోర్జరీ చేసి కోర్టుకు నివేదించారని పేర్కొన్నారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ విచారణ జరిపి కమిషనర్ కి రిపోర్టు చేస్తే కంటితుడుపు చర్యగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను అటాచ్ చేయడంతో పాటు సీఐని, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో కూడా సీఐని డిస్మిస్ చేయకుండా కమిషనర్ దాదాపు రూ. కోటి లంచం తీసుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుందన్నారు.
ఫోర్జరీ సంతకాలు చేసిన సీఐపై ఎందుకు ఫోర్జరీ కేసు నమోదు చేయలేదని రాచాల ప్రశ్నించారు.
ఈమె గతంలో కూడా పట్టుకున్న గంజాయిని తక్కువగా చూపించి మిగిలిన గంజాయిని అమ్ముకుని రూ.కోట్లు దండుకున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు.
ఒకవైపు ప్రభుత్వం ఈగల్ టీమ్ లను ఏర్పాటు చేసి డ్రగ్స్ నివారణ చర్యల కోసం కృషి చేస్తుంటే... ఇలాంటి అవినీతి రాబందుల నుంచి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టించిన అవినీతి అధికారులను కమిషనర్ ఎందుకు కాపాడుతున్నారని ఆయన నిలదీశారు. ఎక్సైజ్ అధికారుల అవినీతి బాగోతానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమవద్ద ఉన్నాయని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విజిలెన్స్ డిజీ ను కలిసి పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని, అంతేకాకుండా రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న కమిషనర్ హరికిరణ్ ను తిరిగి ఆంధ్ర ప్రాంతానికి సాగనంపే వరకు బీసీ పొలిటికల్ జెఎసి పోరాటం సాగిస్తోందని స్పష్టం చేశారు. మరి ఎక్సైజ్ శాఖలో ఇంత జరుగుతున్న కూడా సంబంధిత శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు మౌనం వహిస్తున్నారని, ఇదంతా మంత్రికి తెలిసి జరుగుతుందా? తెలియకుండా జరుగుతుందా? బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు వివి గౌడ్, మహేందర్ నాయుడు, గోటూరి రవీందర్ గౌడ్, బత్తుల జితేందర్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, కృష్ణప్రసాద్, శ్రీధర్, సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గరుడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా ప్రధాన కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను భక్తులకు అందిస్తూ, వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని ఫౌండేషన్ నిర్వాహకులు సూచించారు.
ఈ సందర్భంగా హాలియా క్లబ్ అధ్యక్షుడు పొట్టుమత్తు వెంకటేష్ గుప్తా తొలి మట్టి వినాయక విగ్రహాన్ని స్వీకరించారు. గరుడ ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ప్రోత్సహించారు.
మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని, నీటి వనరులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించాలని పిలుపునిచ్చారు.


## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:
రాష్ట్రంలోని ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో విఘ్నాలు తొలగి.. ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు చెప్పారు. వాడవాడలా గణేష్ మండపాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా నగర పోలీసులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# కోడళ్ల కోసం పరితపిస్తున్న పేరెంట్స్.. అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు

యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):

**ప్రస్తుత పరిస్థితి**
కోడళ్ళ కోసం పరితపిస్తున్న పేరెంట్స్...అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు!! కొడుకుకు ముప్పై ఏళ్ల లోపు పెళ్లి కాకుంటే ఆజన్మ బ్రహ్మ చారిగా ఉంటాడనే బెంగ తల్లి దండ్రులను పట్టి పీడిస్తుంది. ఎక్కడ చూసినా మహిళా జనాభా ఎక్కువైనా కూడా ముప్పై ఏళ్ల వరకు అమ్మాయిలు కూడా పెళ్లి ధ్యాస లేకుండా ఉద్యోగం వెలగ బెడుతుండంతో పురుషాధిక్యత సమాజంలో ఆడవాళ్ళ పెత్తనం పెరిగిపోయి పెళ్లి కాని ప్రసాదులు తాళి బొట్టు పట్టుకొని అమ్మాయి కోసం వెంపర్లాడడంతో ఈ తరం అమ్మాయిలు చెట్టు ఎక్కి మరి పిల్లవాడి రేజ్యాం చూసి పెదవి విరవడంతో ఒక అమ్మాయికి పదిమంది నిష్పత్తి చొప్పున పెళ్లి చూపుల పరంపర కొనసాగుతూనే ఉంది!! అబ్బాయిలు బెండకాయ ముదిరినట్టు ముదిరి పోతున్న పెళ్లి జాడ లేక విలవిల లాడి పోతున్నారు. అమ్మాయిల డిమాండ్ కన్నా ఆమెను కన్న పేరెంట్స్ కోరికలు చాంతాడు అంత ఉండడంతో పెళ్ళి కొడుకులు క్యూ కడుతున్నారు.వాడికి పర్మినెంట్ జాబు ఉండాలి ఒక ఐదెకరాల నుంచి పదెకరాల పొలం ఉండాలి. హైదరాబాద్ లో కోటి రూపాయల అపార్ట్మెంట్ ఉండాలి. అమ్మాయి మెళ్ళో ఇరవై ఐదు తులాల బంగారం వేయాలి. పెద్ద వివాహ వేదికలో వెయ్యి మందికి భోజనం పెట్టాలి అన్న డిమాండ్ ముందు ఉంచడమే కాకుండా అమ్మాయి పెళ్లి అయ్యాకా కూడా జాబ్ చేస్తే ఆ అమ్మాయి సంపాదన తల్లి దండ్రులకు చెందాలన్న ప్రధాన డిమాండ్లను తలవొగ్గి పెళ్లి పీటల మీదకు అమ్మాయి వచ్చే వరకు వణుకుతూ పెళ్లి పనులు చేసే మగ పెళ్లి వారి బాధలు ఏ పగ వాడికి కూడా వద్దు! ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద అమ్మాయిల కోరికలు గుర్రాలు అయి పరిగెడుతుంటే భవిష్యత్ భారతంలో వివాహ వ్యవస్థ ఉంటుందా లేక సహజీవన వ్యవస్థగా మారిపోతుందా అనే భయం విద్యాధికులు, సంప్రదాయ వాదులకు పట్టుకుంది. ఎందుకంటే కాలేజీ దాటగానే ఉద్యోగం ఆఫర్ రావడంతో ఇరవై ఐదేళ్ళకే అమ్మాయిలకు ముప్పై వేల ఉద్యోగం దొరకడం.మూడేళ్లలో అది రెట్టింపు కావడంతో సొంత కారు...కావాల్సిన కాస్మెటిక్స్... మాడ్రన్ దుస్తులతో కార్పోరేట్టు కల్చర్ లోకి వెళ్లి పోతున్న అమ్మాయిలు...పెళ్లి ధ్యాస మరిచి రంగుల ప్రపంచంలో విహరిస్తూ ఆడింది ఆట పాడింది పాట జీవితం కొనసాగుతుంటే, పెళ్లి మీద ద్యాస ఎందుకుంటుంది?!.. దానికి తోడు అమ్మాయిల కొలీగ్స్ లలో ఇద్దరో ముగ్గురో డైవర్స్ కేసులు ఉంటే వాళ్ళ ప్రభావం వీళ్ళ మీద పడి, "పెళ్లి చేసుకొని వాడు చెప్పిన మాట వినే కన్నా సోలో లైఫ్ బెటర్" అనే అమ్మాయిల సైకాలజీ వల్ల పెళ్ళిళ్ళు అటు మొగవారికి ఇటు ఆడవారికి సరియైన వయసులో జరగపోవడం, దానికి తోడు అబ్బాయి మంచి వాడా చెడ్డవాడ అని తెలుసుకోవడానికి ఆర్నెళ్ళు సహజీవన యాత్రలు చేసి రావడంతో మోజు తీరి మరో ఎర్నర్ కోసం వెతుకుతున్న ఈ తరం యువతుల వల్ల వివాహ వ్యవస్థ పెద్ద కుదుపునకు లోనవుతుంది.కులం చెడ్డ సుఖం దక్కాలనే పెద్దల మాట పెడచెవిన పెట్టీ, రంగు రూపు చూసి వాడి బుట్టలో పడి రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొని వాడు సకల కళా వల్లభుడు అని తెలుసుకొని అమ్మ గారి ఇంటికి చేరుకుని లబోదిబోమంటే పోయిన మృదుత్వం వస్తుందా?! ఇలా ముప్పై ఏళ్లు గడిచాకా డబ్బున్న ఏజ్ బార్ వాడు దొరికితే వాడితో నైనా సరిగా సంసారం చేస్తుందా అంటే అదీ లేదు! పిల్లలు పుడితే అందం ఎక్కడ మసి బారుతుందో అని ముప్పై ఐదేళ్ల వరకు పిల్లలు కనకుండా టాబ్లెట్లు మింగే అమ్మాయిల అతి ప్రవర్తన వల్ల మనవలు - మనవరాళ్లు కావాలనుకునే పేరెంట్స్ ఆశలు అడియాశలు అయి పోతున్నాయి. 2024 లో యువతుల పెళ్లి సందడి ముప్పై ఏళ్ళు దాటుతుంది అంటే అమ్మాయిల్లో పెళ్లి ద్యాస కన్నా సంపాదన ద్యాస ఎక్కువగా ఉందనే విషయం తేట తెల్లమవుతుంది.! ఏ వయసులో ఆ వయసు ముచ్చట తీరాలని పెద్దలు ఊరికే అనలేదు. అది లేకే నేటి పిల్లల పెళ్ళిళ్ళు ఆలస్యం అవుతున్నాయి. ఎంత మంచి ముహూర్తం పెట్టినా కూడా పెళ్ళిళ్ళు మూడు నాళ్ళ ముచ్చటగా కావడానికి ఆడపిల్లల తల్లితండ్రులు మొదటి కారణం కాగా పిల్లవాడు సెటిల్ కాలేదు...అని అబ్బాయి ఆదాయంపై ఆశలు



పెంచుకున్న తల్లిదండ్రులు రెండో కారణం! ముప్పై ఏళ్ల వరకు మహా అయితే అదా చేసుకుంటే యాభై లక్షలు ఉంటాయి కాబోలు కోటి ఆశలు తల్లి దండ్రులకు ఉంటే ఆ కోటి వచ్చేసరికి నెత్తి మీద జుట్టు ఊడి పోతూ లేక...చిక్కి శల్యమైన పోరన్ని ఏ పిల్ల పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తుంది?.ఆడపిల్లలు అందరూ మహేష్ బాబు లాంటి అబ్బాయి ఆయనలా ఆడి కారు ఉండాలని కోరుకోవడంలో తప్పులేదు. కానీ అలాంటి వరుడు వేటలో ఉన్న ఎంపిక అయ్యే సరికి ఈడు పోయి అనాకారి దొరికితే వాళ్ళ ఆశలు అడి యాశలు అయి పెళ్లయిన ఏడాదికే కోర్టు మెట్లు ఎక్కుతూ డైవర్స్ ఆట మొదలు పెడుతున్నారు!
ఇక పవిత్ర భారత దేశంలో ఇప్పుడు అత్తలా ఆరళ్ళ కన్నా కోడళ్ళ ఆరాళ్ళు ఎక్కువవుతున్నాయి. పెళ్లయిన ఆర్నేళ్ళకే వేరు కాపురం పెట్టీ, అత్త మామలు రాకుండా సూటి పోటి మాటలు అంటూ దూరం పెడుతున్న వనితల అతి ప్రవర్తన వల్ల కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోయింది.వృద్ధాప్యంలో కొడుకు కన్నా ఇంటి ముందు శునకం పెంచుకోవడం బెటర్ అనే మైండ్ సెట్ లో ఓల్డ్ ఏజ్ పేరంట్స్ ఉంటున్నారు. పొరపాటున ఆడపిల్లల కన్నా తల్లి దండ్రులు కూడా అటు అల్లున్ని పంచన చేరలేక చేరినా కూడా అక్కడ అడ్జెస్ట్ కాలేక మానసిక వేదనతో కుమిలి పోతున్నారు.ఇక ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్న ఇంట్లో పేరెంట్స్ బాధ వర్ణనాతీతం ఆస్తుల పంచాయతీలు ఒక వైపు ఆదరణ లేక వృద్ధ పక్షులు ఒకరికి ఒకరై ఓదార్చు కుంటు దేవుడు ఎప్పుడు తీసుకు వెళ్తాడా? అని ఎదిరి చూస్తున్నారు! పదేళ్లు ఎత్తుకొని కాలికి ముల్లు అంటకుండా పెంచిన పిల్లలు సంపాదన పరులు అయ్యాకా తల్లి దండ్రులకు మంచి చెప్పులు కూడా కొనివ్వని దౌర్భాగ్య పరిస్థితి నేడు కనబడుతుంది.! నాలుగు రోజులు పెద్ద కొడుకు...నాలుగు రోజులు బిడ్డ దగ్గర ఉంటే వాళ్లకేం తోడి పెడుతున్నారని కొడుకు - కోడళ్ళ వేధింపులతో ఒంటరి జీవనంలో ఇమడలేక....అటు పిల్లలు ఆదరణ కోల్పోయి కళ్ళ వెంట ధారగా కన్నీళ్లు కారుస్తూ ఎవరూ ముందు పోయినా మరొకరికి కష్టం అని భార్యభర్తలు ఒకరికొకరం ఉన్నామని ధైర్యం చెప్పుకుంటూ జీవనం వెళ్ళ బోస్తున్నారు.! చాలా మంది అత్తమామలు కొడుకు కోడలు నుండి ఆదరణ - ఆప్యాయతతో కోరుకుంటారు. చాలా సందర్భాలు వాళ్లకు అది దూరం అవుతుంది. మన 'ఆధునిక సమాజంలో అత్త మామలు అడ్జెస్ట్ కాలేక పోతున్నారు.ఇదీ చాదస్తం అనే కన్నా ప్రేమ ఎక్కువవడం అంటే కరెక్ట్! భారతదేశంలోని కొంతమంది కోడళ్లు ఎదుర్కొంటున్న మానసిక, ఆర్థిక సమస్యలు దీని వల్లే తలెత్తుతున్నాయి.అత్త పెత్తనం కోడలు సహించదు.తన కోడలు తన చెప్పు చేతల్లో ఉండాలని కోరుకుంటున్న తల్లి తన కూతురు మాత్రం స్వేచ్ఛ లేదు అని ఆరాట పడుతుంది. మహిళల్లో ఈ ద్వంద వైఖరి వల్లే కోడళ్ళు శాడిస్ట్ లుగా తయారవుతున్నారు.
అత్తమామలతో జీవించడం వాళ్లకు పెద్ద సవాళ్లుగా అనిపిస్తుంది. ఈ తప్పుడు భావాలు అనాదిగా ఉంటూనే ఉన్నాయి. కోడలు బిడ్డ కాదు..అల్లుడు కొడుకు కాదు. అనే మైండ్ సెట్ ఇంకా వందేళ్లు అయినా మారేట్టు లేదు!
అత్తగారి - కోడలు మధ్య సంబంధం నిజానికి అందంగా ఉండాలి... కానీ తరచుగా వారి మధ్య ఘర్షణ వాతావరణం, ఆధిపత్య పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.ఈ తప్పుడు భావాలు ఇద్దరి మధ్య మంచితనాన్ని నాశనం చేస్తున్నాయి. బహుశా, అత్తమామల జోక్యం, కొడుకు పై పెత్తనం వల్ల తాను స్వాతంత్ర్యం కొల్పోతున్నాననే అభద్రత భావంలో కోడలు ఉంటుంది. ఆ భయాలను ఆమె తల్లి దండ్రులు ఎక్కువ చేయడం వల్ల ఇంట్లో అశాంతి ఎక్కువవుతుంది. తన కుమార్తె తన అత్తమామలతో సుఖంగా జీవించాలని కోరుకునే తల్లి దండ్రులు ఉంటే ఇలాంటి అపశృతులు రావు.కూతురికి ఒక న్యాయం కోడలికి ఒక న్యాయం ఉండాలని కోరుకోవడం వల్లే ఈ అశాంతి!!ఒక కోడలు మరియు ఆమె అత్తగారి మధ్య ఏర్పడే సమస్యలు 'పోటీ' పడుతుంటాయి! ఇది వివాహ వ్యవస్థలో చాలా సమస్యలను కలిగిస్తుంది! తల్లి మరియు భార్య ఇద్దరి మధ్య కొడుకు నలిగి పోతాడు.తల్లి కన్నా పెళ్ళమే బెల్లం అనుకున్న మరుక్షణం కొడుకు ఇంటి వైపు తల్లి చూడదు!! అటు తల్లి ఇటు పెళ్ళాం మధ్య మానసిక వేదనకు గురయ్యే పుత్ర రత్నాలు కూడా కోకొల్లలు!!
ఈ ఇంటికి నేను మొదటి కోడలును అనే ఇగో తల్లిలో బలంగా ఉంటుంది. 35 సంవత్సరాలకు క్రితం ఈ ఇంటి పరువును నిలబెట్టాను.అలా నువ్వు అణిగి మణిగి ఉండాలని అత్తా కోరుకోవడంలో తప్పు లేదు కానీ ఆనాటి అత్తలు వేరు ఈ నాటి కోడళ్ళు వేరు! ఆనాటి అత్తలకు కావాల్సిన అస్తి ఉండేది.దానికి చూసుకోవడానికి కోడలుకు ఇంటి బాధ్యత అప్పగించేది. అయిన ఆనాటి అత్త కోడళ్ళు మధ్య కూడా అభిప్రాయ బేధాలు ఉండేవి.ఇంటి నిండా పనిమనుషులు ఉన్నారు. కాబట్టి ఇంటి గుట్టు బయట పడలేదు. ఇప్పుడు అలా కాదు కోడళ్ళు సంపాదన పరులు అయ్యారు. అత్త కొంగు పట్టుకు తిరగాలి అంటే ఏ కోడలు ముందుకు రాదు! ఇప్పుడు కట్నా కానుకల కన్నా స్వేచ్ఛ జీవితం,కోరుకుంటున్న ఈ తరం జంటల వల్ల మానవ సంబంధాలు ఆప్యాయతలు గంగలో కలిసి పోయాయి. మనవలతో అడుకొనివ్వని కోడళ్ళు. ఆతి గారాబం చేయవద్దని చెప్పే కొడుకుల వల్ల తాత మనవలు ఆత్మీయత మసి బారి పోయింది! కొత్తగా పెళ్లయిన వధువులు తమకు ఇష్టమైన దుస్తులను ధరించడానికి, లేదా వారి తల్లిదండ్రులను ఎప్పుడు తన దగ్గరకు వచ్చి పోతుండాలి అని కోరుకుంటుంది తప్పా అత్తా మామలను ఆదరించాలని అనుకోక పోవడం వల్లే అత్త కోడళ్ళ మధ్య బాగా గ్యాప్ పెరిగిపోతుంది! ఒక వేళ కొడుకు ఇంటికి వెళితే ఆలస్యంగా నిద్ర లేచిన కోడలు. చెప్పులు వేసుకొని ఇంట్లో తిరిగే కోడలు.పూజలు పునస్కారాలు లేకుండా, స్నానం ఆచరించకుండానే వంటింట్లో దోసెలు వేసే కోడళ్ళ పనితీరు వంట బట్టలేక ఏద్దైనా మాట అత్త గారు అంటే తాను స్వేచ్ఛలేని పంజరంలో చిలుకను అయ్యాయని ఏడుస్తూ బెడ్ రూంలో అలక పాన్పు ఎక్కుతున్న సుందరాంగి మాటలు విని తల్లి పై కోపగిస్తున్న కొడుకుల ప్రవర్తన వల్ల కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోతుంది!! అత్తమామలు కొడుకు ఇంటికి వస్తే హై-సెక్యూరిటీ జైలులో బంధించి నట్టు కోడలు ఫీలు అవుతుంది. అత్త 'నియమాలు' కొడలుకు నచ్చవు.కోడలు తీరు అత్తకు నచ్చదు.పిల్లల యొక్క ఏకైక బాధ్యత ఎలా కోడలు తీసుకుంటుందో
అత్తమామలతో కలిసి జీవించడం కూడా బాధ్యత అనుకునే కోడళ్ళు ఈ కాలంలో చాలా తక్కువ! వృద్ధ అత్తమామలతో కలిసి జీవించడం ప్రతి కోడలికి ఎంతో విజ్ఞాన దాయకం., ఎందుకంటే వారి ప్రతి చిన్న విషయం పట్ల శ్రద్ధ వహించడం వాళ్ళు చేస్తారు.తెలివైన కోడలు అయితే అత్తా మామలతో ప్రేమగా ఉంటే సగం పనిభారం తగ్గినట్టే! అత్త గారే వంట చేస్తుంది.మామ గారే పిల్లలను బడికి పంపే బాధ్యత తీసుకుంటారు.కానీ వంటింట్లో ఏదో దోచుకుపోతుంది అని భయపడి కిచెన్లోకి రానివ్వని కోడళ్ళు. కోడలు ఇంట్లో సమకూర్చిన ప్రతి వస్తువు తన కూతురు ఇంట్లో ఉండాలని అనుకునే అత్తల వల్ల ఈ గ్యాప్ ఎక్కువవుతూనే ఉంది! భారతదేశంలో పవిత్రమైన కర్తవ్యంగా అత్త కోడళ్ళు ఉండాలి. కానీ ఈ తరం కోడళ్ళ లో మార్పు వస్తేనే కుటుంబ వ్యవస్థ మళ్ళీ చిగురిస్తుంది.
అంటున్న గోదల శ్రీనివాస రెడ్డి.

## సికింద్రాబాద్ నియోజకవర్గం లో మట్టి వినాయకులు పంచడం కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని పూజించాలని కోరారు





హైదరాబాద్ ప్రైవేట్ న్యూస్ సెప్టెంబర్ 13/0/2026
ఈరోజు సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని పోచమ్మ దేవాలయం వద్ద సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి శ్రీ ఆడం సంతోష్ కుమార్ ముఖ్య అతిథి వచ్చి మట్టి వినాయక విగ్రహాలులి పంచడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు ఈ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్, మరియు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అఫీషియల్ స్పోకెన్ పర్సన్ శ్రీమతి( శిల్పచారి,) కాంగ్రెస్ పార్టీడివిజన్ప్రెసిడెంట్ బెన్నఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జిల్లా సెక్రటరీ రాజేందర్ రాజేందర్ యాదవ్ వినాయక విగ్రహాలు పంచడం జరిగింది

హైదరాబాద్ ట్రైన్ న్యూస్ సెప్టెంబర్:13/09/2026



ఈరోజు సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి శ్రీ ఆడం సంతోష్ కుమార్ ముఖ్య అతిధి వచ్చి మట్టి వినాయక విగ్రహాలులి పంచడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు ఈ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీడివిజన ప్రెసిడెంట్ బెన్నఆంథోనీ ప్రీథ్వీ రాజ్, టెంపుల్ శ్రీను గడ్డం మహేందర్, రూత్ క్లారి, సంతోషి, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 14,2026
www.trinetnews.com

# కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి



- గోలి శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్
- కల్వకుర్తి నియోజకవర్గం

**సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు.

వినాయక చవితి మనందరికీ ఎంతో పవిత్రమైన పండుగ. విఘ్నాలను తొలగించే వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించడంతో పాటు, ఆయన పూజ ద్వారా మన సమాజానికి ఒక మంచి సందేశాన్ని కూడా అందిద్దాం. లిభక్తితో పాటు బాధ్యతను కలుపుకొని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.

మన పూర్వీకులు ప్రకృతితో మమేకమై పండుగలను జరుపుకునేవారు. మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి పూజించి, అనంతరం అదే మట్టిని ప్రకృతిలో కలిపేవారు. కానీ నేడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు, ప్లాస్టిక్ వంటి పదార్థాలతో తయారయ్యే విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు, నదులు, ఇతర నీటి వనరులు కలుషితమవుతున్నాయి. దీనివల్ల చేపలు, జలచరాలు, నీటి మొక్కలకు నష్టం కలుగుతోంది.

అందుకే ఈ వినాయక చవితికి మనమంతా ఒక మంచి నిర్ణయం తీసుకుందాం.లి
మట్టి వినాయకుడినే పూజిద్దాం.లసహజ రంగులతో తయారైన విగ్రహాలను ప్రోత్సహిద్దాం.ల ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం.ల చెరువులు, కుంటలు, నీటి వనరులను కాపాడుకుందాం.ల మన కల్వకుర్తిని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచుదాం.

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎన్నో చెరువులు, కుంటలు, వ్యవసాయ భూములు మన జీవనానికి ఆధారం. నీటిని కాపాడటం అంటే మన రైతులను, మన వ్యవసాయాన్ని, మన భవిష్యత్ తరాలను కాపాడటమే. పండుగ పేరుతో మన నీటి వనరులకు నష్టం కలిగించడం మన సంస్కృతికి తగదు.

వినాయక చవితి సందర్భంగా యువత, విద్యార్థులు, మహిళలు, రైతులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో మట్టి వినాయకుడి ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి. వినాయక మండపాల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. పూజా సామగ్రి, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను నీటి వనరుల్లో వేయకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి.
పండుగ అంటే కేవలం సంబరాలు కాదు... సమాజం పట్ల మన బాధ్యతను గుర్తు చేసుకునే సందర్భం కూడా.
మన పిల్లలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే నేడు మనం మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మనం మట్టి వినాయకుడిని పూజిస్తే అది కేవలం ఒక విగ్రహాన్ని ఎంచుకోవడం కాదు; లిప్రకృతిని గౌరవిస్తున్నామని, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను నిర్వర్తిస్తున్నామని చెప్పే గొప్ప సందేశం.
కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ సామాజిక బాధ్యతకు, ప్రజా సంక్షేమానికి ముందుండే ప్రజలు. అదే స్ఫూర్తితో ఈసారి వినాయక చవితిని లిపర్యావరణహిత వినాయక చవితిగాలి జరుపుకుందాం.

ప్రతి ఇంట్లో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠిద్దాం. ప్రతి గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు నాంది పలుకుదాం. మన చెరువులను కాపాడుకుందాం. మన ఊళ్లను పరిశుభ్రంగా ఉంచుకుందాం. మన కల్వకుర్తిని పచ్చని కల్వకుర్తిగా తీర్చిదిద్దే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వినాయకుడి ఆశీస్సులతో కల్వకుర్తి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి.ల ప్రతి కుటుంబంలో ఆనందం, ప్రతి రైతు కుటుంబంలో సంతోషం, ప్రతి గ్రామంలో అభివృద్ధి వెల్లివిరియాలి.

మట్టి వినాయకుడిని పూజిద్దాం--పర్యావరణాన్ని కాపాడుకుందాం!లమన పండుగను కాపాడుకుందాం--మన ప్రకృతిని కాపాడుకుందాం!ల మన కల్వకుర్తిని పరిశుభ్రంగా, పచ్చగా తీర్చిదిద్దుకుందాం!
గోలి శ్రీనివాస్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్
కల్వకుర్తి నియోజకవర్గం

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట

- యనమల మదన్ మోహన్

**సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
స్థానిక సంస్థలు ఎన్నికల నేపద్యంలో దప్పేపల్లి, కోనంపేట గ్రామం కి సంబంధించి టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తల సన్నాహక సమావేశంలో చేసిన ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపేట తెలుగుదేశం వేస్తుందని మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తెలియజేశారు మదన్ మాట్లాడుతూ... గ్రామంలో చేసిన అభివృద్ధిని,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత టీడీపీ నాయకులు, కార్యకర్తల మీద ఉందని మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి





పార్టీ కోసం, మన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సూచించిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక ప్రణాళిక బద్ధంగా వ్యూహాత్మకంగా ముందుకెళ్లి టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి,గ్రామ అభివృద్ధిని మరింత మెరుగుపరుచుకోవాలని యనమల మదన్ మోహన్ పేర్కొనడం జరిగిందిలిలి స్థానిక సంస్థల ఎన్నికల్లో నేపథ్యంలో రాజకీయం మీద ఆసక్తిగా ఉన్న యువతను ప్రోత్సహించి, ప్రజలకు మేలు చేసే విధంగా సీనియర్ నాయకులు, కార్యకర్తల సలహాలు, సూచనలు ఇవ్వాలని యనమల మదన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంబా బత్తుల రెడ్డయ్య, బలే రెడ్డెయ్య దప్పేపల్లి మరియు కోనంపేట గ్రామం టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది

# పండుగ పేరుతో నిలువు దోపిడీ!

- మూడు రోజులు నుంచి గాడి తప్పిన పూజా సామాగ్రి నిత్యవసరదరులు
- లబో దిబో మంటున్నా వినియోగదారులు

**సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మొగల్తూరు మండలంలో పండ్లు, పూలు, పత్రి, పూజా సామగ్రి ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. పండుగకు అవసరమైన వస్తువుల కొనుగోళ్ల కోసం మార్కెట్‌కు వచ్చిన ప్రజలకు పెరిగిన ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.

పండుగకు రెండు రోజుల ముందు నుంచి పండ్లు, పూలు,



వివిధ రకాల పత్రి ధరలు గణనీయంగా పెరిగినట్లు వినియోగదారులు చెబుతున్నారు. సాధారణ రోజుల్లో అందుబాటులో ఉండే ధరలతో పోలిస్తే పండుగ సందర్భంగా వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినాయకుడికి పూజలు నిర్వహించేందుకు తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సిన పూలు, పత్రి, పండ్ల ధరలు పెరగడంతో పండుగ ఖర్చు మరింత భారంగా మారిందని వాపోతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ ఏదీ?

పండుగల సమయంలో నిత్యావసరాలు, పూజా సామగ్రి ధరలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాల్సి ఉన్నప్పటికీ, మొగల్తూరు మార్కెట్‌లో అలాంటి చర్యలు కనిపించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు నిర్ణయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పండుగ పేరుతో ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపకుండా అధికారులు మార్కెట్‌లో తనిఖీలు నిర్వహించి ధరలను నియంత్రించాలని వినియోగదారులు కోరుతున్నారు. పండుగను ఆనందంగా జరుపుకోవాల్సిన సమయంలో అధిక ధరలతో ఇబ్బందులు పడే పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రధాన రహదారిపైనే అరటిపళ్ల దుకాణం

- ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికుల అవస్థలు
- స్పందించిన సంబంధిత అధికారులు

**సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
మొగల్తూరు మండల కేంద్రం గాంధీ బొమ్మ సెంటర్ ప్రధాన రహదారి పై అరటిపళ్ల



దుకాణం ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దుకాణం ముందు కొనుగోలుదారులు, వాహనాలు నిలిచిపోవడంతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో ప్రయాణికులు ఎటు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై వ్యాపార కార్యకలాపాల కారణంగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పండుగతో సంబంధం లేకుండా నిత్యం ఇదే ధోరణి కొనసాగుతుందని అధికారులు చర్యలు తీసుకోవడంలో సంకోచిస్తున్నారని ప్రయాణికులు చేస్తున్నారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న దుకాణాన్ని వెంటనే తొలగించి, రహదారిపై ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రహదారిపై వ్యాపారాలు నిర్వహించకుండా అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం కాకముందే పంచాయతీ, పోలీస్, ఆర్అండ్‌బీ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# గణేష్ ఉత్సవాలకు ముస్తాబవుతున్న మండపాలు

- పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు ముమ్మరం
- పనుల్లో నిమగ్నమైన కమిటీ సభ్యులు

**సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
వినాయక చవితి, గణేష్ ఉత్సవాల నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా



గణేష్ మండపాలు ముస్తాబవుతున్నాయి. భీమవరం పట్టణంతో పాటు జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం,పాలకొల్లు, తనుకు గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో యువత, ఉత్సవ కమిటీలు మండపాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. వివిధ ఆకర్షణీయ అలంకరణలు, విద్యుత్ దీపాలు, రంగురంగుల తోరణాలతో మండపాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. గణనాథుడి విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు.భీమవరంలో ఇప్పటికే ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలను పోలీసులు పరిశీలించి, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించినట్లు తాజా నివేదికలు పేర్కొన్నాయి.

# మోటాకోండూర్ లో గణేష్ మండపాల నిర్వహకులతో పోలీసు శాఖ సమన్వయ సమావేశం



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు13(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో రెవెన్యూ మరియు విద్యుత్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు మరియు గణేష్ పండగ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాము అని మోటకొండూరు ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్,తహసీల్దార్, విద్యుత్ శాఖ ఏఈ,మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు మరియు నిర్వాహకులు హాజరయ్యారు. అధికారులు గణేష్ మండపాల నిర్వాహకులకు తగిన సూచనలు అందించారు.

# ఏఐ అభివృద్ధికి బ్రేకులు వేయాలి

**ఆంథ్రోపిక్ సీఈఓకు మస్క్, ఆల్ట్‌మన్ మద్దతు..**




**న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్13 :**
ప్రపంచాన్ని మార్చేస్తుందని భావిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధి వేగంపై ముగ్గురు ప్రముఖ టెక్ దిగ్గజాలు ఒకే అభిప్రాయానికి వచ్చారు. ఏఐ మోడళ్ల సామర్థ్యాలను పెంచే వేగాన్ని కొంత తగ్గించాల్సిన అవసరం ఉందని ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పిలుపునిచ్చారు.
ఈ సూచనకు ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్, ఎక్స్‌ఏఐ అధినేత ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు. ఏఐ రంగంలో తీవ్రంగా పోటీ పడుతున్న ఈ ముగ్గురు కీలక నాయకులు భద్రత విషయంలో ఒకే వైపు నిలిచారు. ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ తన తాజా బ్లాగ్‌లో ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. సాంకేతిక పురోగతి ఆగిపోవాలని తాను కోరుకోవడం లేదని, అయితే అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడళ్ల సామర్థ్యాలు పెరుగుతున్న వేగానికి అనుగుణంగా భద్రతా వ్యవస్థలు అభివృద్ధి చెందేందుకు సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు (
ఆంథ్రోపిక్ ప్రత్యర్థి సంస్థ అయిన ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ కూడా అమోడెయ్ అభిప్రాయాన్ని సమర్థించారు. 'నేను డారియోతో ఏకీభవిస్తున్నాను. మనం ఫ్రాంటియర్‌ను కొంత నెమ్మదిగా ముందుకు తీసుకెళ్లాలి' అని ఆల్ట్‌మన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. స్వతంత్ర భద్రతా పరిశీలకులకు తమ సంస్థలో ఉద్యోగుల స్థాయిలో యాక్సెస్ కల్పించే విధానాన్ని ఓపెన్‌ఏఐ కూడా అనుసరించనున్నట్లు ఆయన తెలిపారు. అంటే అత్యంత అధునాతన ఏఐ మోడళ్లను అభివృద్ధి చేస్తున్న సంస్థల భద్రతా విధానాలను బయటివారు స్వతంత్రంగా పరిశీలించే అవకాశం కల్పించాలన్నది ఈ ప్రతిపాదనలో కీలక అంశం ప్రపంచ సంపన్నుడు ఎలాన్ మస్క్ కూడా అమోడెయ్‌కు మద్దతు తెలిపారు. 'డారియో చెప్పింది నిజమే' అంటూ మస్క్ స్పందించారు ఏఐ సామర్థ్యాల అభివృద్ధి వేగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముందుగా భద్రతా ప్రమాణాలను బలోపేతం చేసి, ఆ తర్వాత అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడళ్ల అభివృద్ధిని కొనసాగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఈ ముగ్గురూ ఏకాభిప్రాయానికి వచ్చినట్టు కనిపిస్తోంది.

# విద్య నేర్పిన గురువును గౌరవించటం ఉత్తమ సంప్రదాయం

**హైదారాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13:**
మాతృదేవో భవ పితృ దేవో భవ ఆచార్య దేవో భవ , తల్లి తండ్రి తరువాత గురువు కూడా దైవ సమానులు గా భావించాలని భారతీయ సంస్కృతి నేర్పిందనీ ప్రముఖులు పేర్కొన్నారు విద్య నేర్పిన గురువును గౌరవించటం ఉత్తమ సంప్రదాయం అని వారు అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై రాధా దేవి సిరిమువ్వల నృత్యాలయ నిర్వహణలో ప్రఖ్యాత నాట్య పండితులు డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ ను రాధా దేవి తన శిష్య బృందం తో కలిసి గురు సత్కారం చేసారు ఆయనకు స్వర్ణ నరసింహ తలాటం, నర్తన సింహ బిరుదు ప్రదానం చేశారు అతిథులు గా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ అధినేత రఘురామ్ ప్రముఖ నటి కృష్ణ వేణి దర్శక నిర్మాత సత్యా రెడ్డి సినీ నటి వనితా రెడ్డి తెలుగు రికార్డ్స్ అధినేత వెంకటా చారి తదితరుల ప్రముఖులు మాట్లాడుతూ దుర్గా ప్రసాద్ సంప్రదాయ నాట్య శైలి ప్రాచుర్యం కోసం విశేష కృషి చేసి రాధాదేవి వంటి వారిని నాట్య రంగానికి అందిస్తూ వున్నారని కొని యాడారు రాధా దేవి మాట్లాడుతూ ఆలయ నాట్యం యజ్ఞ నర్తనం పునర్జీవనం కోసం దుర్గా ప్రసాద్ అవిరళ కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా సుమారు రెండు వందల పైగా కళా కారిణి లు ఆలయ నృత్యం పేరిణి తాండవం ఆంధ్ర లాస్యం కూచిపూడి భరత నాట్య అంశాలు మనోహరం గా నర్తించారు

# హత్య కేసులో ఇద్దరు అరెస్టు




ద్వారకాతిరుమల మండలం లక్ష్మీనగర్ జాతీయ రహదారిపై ఉన్న ఛాయ్ బిస్కెట్ ఫుడ్ కోర్ట్ హోటల్లో యువకుడి హత్య కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదివారం తెలిపారు. భీమడోలు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడారు. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం చుక్కలూరుకు చెందిన కొసేటి గంగాధర్(28) హోటల్లో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. అదే హోటల్లో పనిచేసే గుణ్ణంపల్లికి చెందిన ఏలూరి శివశంకర్(40)కు, గంగాధర్‌కు పని విషయంలో తరచూ గొడవలు జరిగేవి. ఈ విషయాన్ని శివశంకర్ యజమాని బలే విశ్వేశ్వరరావు(53)కు చెప్పాడు. గంగాధర్‌ను వదిలించుకోవాలని యజమాని శివశంకర్‌ను రెచ్చగొట్టాడు. ఈ నెల 8న రాత్రి ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరగడంతో శివశంకర్ చాకుతో గంగాధర్ ఛాతీలో పొడిచాడు. గాయపడిన అతడికి వైద్యం అందించకుండా యజమాని నిర్లక్ష్యం చేయడంతో ఈ నెల 10న మధ్యాహ్నం హోటల్ రెస్ట్ రూంలోనే మృతి చెందాడు. గుణ్ణంపల్లి విఆర్వో ఫిర్యాదుతో 183/2026 నంబరుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలతో భీమడోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.కృష్ణ, ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్ నిందితులను అరెస్టు చేశారు.

# ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా నెల్లూరులో గణేష్ ఉత్సవాలు

- నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు
- సెప్టెంబర్ 14 నుంచి 18 వరకు ప్రముఖ కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు
- నిమజ్జనం రోజున వేద పండితులతో ప్రత్యేక గంగా హారతి
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- వచ్చే ఏడాది నాటికి ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్ వద్ద శాశ్వత గణేష్ ఘాట్ నిర్మాణం :
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు,,త్రైనేట్ న్యూస్, సెప్టెంబరు 13:** నెల్లూరు నగరంలోని ఇరుగాలమ్మ ఆలయం సమీపంలోని గణేష్ ఘాట్ వద్ద వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొని ఉత్సవాల నిర్వహణ, భక్తుల సౌకర్యాలు, నిమజ్జన ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.

వినాయక చవితి ఉత్సవాలను ఈ నెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నెల్లూరు నగరంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. వేలాది మంది భక్తులు గణేష్ ఘాట్‌కు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

గణేష్ నిమజ్జనం రోజున భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. నిమజ్జనం కోసం వినియోగించే భారీ ట్రాలీలు, క్రేన్లను ఆర్టీఓ, పోలీస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు. నిమజ్జనానికి వెళ్లే వాహనాలు మార్గమధ్యంలో ఎలాంటి ఇబ్బందులకు



గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

### భక్తులకు విస్తృత సౌకర్యాలు

గణేశోత్సవాలకు వచ్చే భక్తుల కోసం గణేష్ ఘాట్ వద్ద మంచినీరు, పాలు, మజ్జిగ, బిస్కెట్లు తదితర సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భక్తులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రతిరోజూ నెల్లూరు నగరంలోని ప్రముఖ ఆలయాల నుంచి భక్తులకు ప్రసాదాల పంపిణీ చేపట్టాలని, గణేష్ ఘాట్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, వైద్య, పోలీస్ తదితర అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

### ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రత్యేక వేదికపై నాదస్వర కచేరీలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు, ఇతర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి సుప్రసిద్ధ కళాకారులను ఆహ్వానించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ నెల 18వ తేదీన గణేష్ నిమజ్జనం రోజున వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, నదీ హారతి, ప్రత్యేక నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నెల్లూరు నగరం మొత్తం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడేలా ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

### వచ్చే ఏడాది నాటికి శాశ్వత గణేష్ ఘాట్

ఈ ఏడాది గణేష్ ఘాట్ వద్ద తాత్కాలిక ఏర్పాట్లు చేపట్టినప్పటికీ, వచ్చే ఏడాది నాటికి ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్ వద్ద రాష్ట్రంలో ప్రత్యేకంగా నిలిచేలా శాశ్వత గణేష్ ఘాట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం



రామనారాయణరెడ్డి తెలిపారు. గణేశోత్సవాలు ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృతజ్ఞతలు

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఈ ఏడాది గణేశోత్సవాల నిర్వహణకు ప్రభుత్వం, అధికారులు అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి గణేశోత్సవాలను మరింత అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్‌లోని గణేష్ ఘాట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేష్ ఘాట్ వద్ద భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్ల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా రూ.45 లక్షలు, నుడా ద్వారా రూ.15 లక్షలు మొత్తం రూ.60 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.ఈ ఏడాది తాత్కాలిక ఏర్పాట్లు చేసినప్పటికీ వచ్చే ఏడాది నాటికి పూర్తిస్థాయిలో శాశ్వత గణేష్ ఘాట్ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.గణేశోత్సవాల సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తులందరూ కుటుంబ సమేతంగా ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు.ఈ సమావేశంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు మార్గదర్శకత్వం.. హింగే భాస్కర్‌కు స్వర్ణ నంది గౌరవం

**,త్రైనేట్ న్యూస్, సెప్టెంబరు 13:** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్‌లో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువందనం, ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కళలు, సాహిత్యం, సంస్కృతి, సేవా రంగాల్లో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి హాజరై పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు.ఉపాధ్యాయులు, కళాకారులు, సాంస్కృతిక రంగ ప్రముఖులను గౌరవిస్తూ గురువందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో రైతులకు సేవలందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, రైతులకు మార్గదర్శకత్వం అందిస్తున్న రైతు సంఘాల నాయకులు హింగే భాస్కర్ సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారంతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా హింగే భాస్కర్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.వ్యవసాయ



రంగంలో రైతులకు విశేష సేవలందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న హింగే భాస్కర్‌కు స్వర్ణ నంది పురస్కారం లభించడం పట్ల పలువురు ప్రముఖులు, రైతు సంఘాల నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారంతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్‌లో రైతులు, సమాజం కోసం తన వంతు సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు.కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాంస్కృతిక, సాహిత్య, సేవా కార్యక్రమాలను వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు.తనకు స్వర్ణ నంది పురస్కారం అందజేసి ఆత్మీయంగా సత్కరించిన కళానిలయం సాంస్కృతిక సంఘ



సంస్థ నిర్వాహకులు, ఏ. సురేందర్కు హింగే భాస్కర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, కళానిలయం సభ్యులు, ఉపాధ్యాయులు, కళాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జైన ధర్మ విలువలు విశ్వమానవ శాంతికి మార్గదర్శకాలు

**-జైన సమాజం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది**

**పవిత్ర జైన ధార్మిక ప్రవచన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13 :** జైన ధర్మం ప్రతిపాదించిన అహింస, అపరిగ్రహం, అనేకాంతవాదం వంటి శాశ్వత విలువలు నేటి ప్రపంచానికి అత్యంత అవసరమైన మార్గదర్శకాలని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. మానవాళి శాంతి, సామరస్యం, సుస్థిర అభివృద్ధికి ఈ సిద్ధాంతాలు బలమైన పునాదులుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కల్యాణకారి తపాగచ్ఛ వర్షావాస్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర జైన ధార్మిక ప్రవచన కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆచార్య భగవంత్ విమలసాగర్ సూరీశ్వర్‌జీ మహారాజ్ సాహెబ్ సాన్నిధ్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జైన తీర్థంకరుల బోధనలు మానవ జీవితాన్ని ఆత్మశుద్ధి, సంయమనం, కరుణ, సేవా భావాల



వైపు నడిపిస్తాయని గవర్నర్ అన్నారు. నిజమైన ధర్మం కేవలం ఆచారాలు, సంప్రదాయాలకు పరిమితం కాదని, అది మన ఆలోచనలు, ఆచరణ, సమాజం పట్ల బాధ్యత, ప్రజాసేవలో ప్రతిఫలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అహింస ప్రతి జీవిపై కరుణను, అపరిగ్రహం ప్రకృతి సంపదను బాధ్యతగా వినియోగించడాన్ని, అనేకాంతవాదం భిన్నాభిప్రాయాలను గౌరవించడాన్ని బోధిస్తాయని పేర్కొన్నారు. ఈ విలువలు భారతీయ ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. పర్యుషణ పర్వం అందించే ఆత్మపరిశీలన, క్షమాభావ సందేశం సమాజానికి ఆదర్శప్రాయమని గవర్నర్ పేర్కొన్నారు. 'మిచ్ఛామి దుక్కడమ్' అనేది కేవలం క్షమాపణ కోరే పదం కాదని, అహంకారాన్ని అధిగమించి పరస్పర క్షమ, ఆత్మపరిశుద్ధత వైపు నడిపించే మహోన్నత ఆధ్యాత్మిక సందేశమని వివరించారు. జీవదయ, సేవ, పరోపకారాన్ని జీవన విధానంగా స్వీకరించిన జైన సమాజం విద్య, వైద్యం, వాణిజ్యం, సేవా రంగాల్లో దేశ నిర్మాణానికి విశిష్టమైన సేవలు అందిస్తోందని గవర్నర్ ప్రశంసించారు. యువత తీర్థంకరుల విలువలను తమ జీవితాల్లో ఆచరిస్తూ ప్రకృతి పరిరక్షణ, మానవ సేవ, దేశ ప్రగతిలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆచార్య భగవంత్ శ్రీ విమలసాగర్ సూరీశ్వర్‌జీ మహారాజ్ సాహెబ్, పూజ్య మునివృందం, సంఘం పదాధికారులు, కల్యాణకారి తపాగచ్ఛ్ వర్షావాస్ సమితి సభ్యులు, పలువురు ధర్మప్రేమికులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో 24 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో రూ.8.22 లక్షల ఆర్థిక సాయం

**,త్రైనేట్ న్యూస్, సెప్టెంబరు 13:**



నాంపల్లి మండలంలో పేద ప్రజల సంక్షేమం అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా పాలనలో భాగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 24 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 8,22,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవడంలో భాగంగా ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్ లు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా ప్రతినిధులు కాంగ్రెస్ రాజన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న వెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి.



**,త్రైనేట్ న్యూస్, సెప్టెంబరు 13:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నినాల జయ సూర్య కుటుంబ సమేతంగా ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ప్రదక్షిణలు అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు.ఏఈవో నటరాజు రావు స్వామివారి జ్ఞాపికను అందించారు.

## మట్టి వినాయకుడినే పూజించాలి: శంకర్ నాయక్

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**,త్రైనేట్ న్యూస్, సెప్టెంబరు 13:** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని శంకర్ నాయక్ సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కోరారు.



మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని, భక్తితో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినాయకుడి బొమ్మను మట్టితోనే చేయాలని శాస్త్రం చెబుతోందని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల దాదాపు ఏడాది పొడవునా నీటి వనరులపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రసాయన రంగులు, ఇతర పదార్థాల కారణంగా చెరువులు, కుంటలు, జలాశయాలు కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

"భక్తితో వినాయకుడిని పూజిద్దాం.. అదే సమయంలో ప్రకృతిని కూడా కాపాడుదాం" అని శంకర్ నాయక్ పిలుపునిచ్చారు.

## గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి: కంద పెద్ద నర్సింహా

**,త్రైనేట్ న్యూస్, సెప్టెంబరు 13:** గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీ ఎమ్ఆర్పిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహా సూచించారు.మండపాల వద్ద విద్యుత్ వైర్లు, లైటింగ్ ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.అలాగే మండపాల వద్ద



ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవడంతో పాటు, పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కంద పెద్ద నర్సింహా అన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా మరియు ప్రమాదాలకు తావులేకుండా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 14,2026
www.trinetnews.com

# ఖైరతాబాద్ బడా గణేష్, బాలాపూర్ గణేష్ మండపాలను సందర్శించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్, సెప్టెంబర్ 13, జన తెలంగాణ

**● తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వినాయక ఉత్సవాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష**

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో వినాయక ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, విద్యుత్ భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ప్రముఖ ఖైరతాబాద్ బడా గణేష్ మండపాన్ని సీఎండీ సందర్శించి విద్యుత్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో సమావేశమై విద్యుత్ సరఫరా, బ్యాకప్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గారితో సమావేశమైన సీఎండీ, మండప పరిసరాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు), ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా వ్యవస్థలు, అత్యవసర బ్యాకప్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వినాయక ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన ఊరేగింపుల వరకు విద్యుత్ వ్యవస్థలను 24 గంటల పాటు



ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించామని తెలిపారు. ఖైరతాబాద్ మండపం వద్ద విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భారీగా తరలివచ్చే భక్తుల దృష్ట్యా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండప పరిసర ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, కనెక్షన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం సీఎండీ బాలాపూర్ గణేష్ మండపాన్ని సందర్శించి అక్కడి విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీ కల్లెం నిరంజన్ రెడ్డి, ఇతర కమిటీ సభ్యులతో సమావేశమై ఉత్సవాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు సంబంధించిన అవసరాలు, స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. బాలాపూర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్లు, భద్రతా ప్రమాణాలు, అత్యవసర స్పందన వ్యవస్థలను పరిశీలించిన సీఎండీ, వినాయక ఉత్సవాలు ముగిసే వరకు ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించుకునేలా కమిటీ సభ్యులకు సూచించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు అవసరమైన ఉచిత విద్యుత్ కనెక్షన్లు, ప్రత్యేక విద్యుత్ ఏర్పాట్లు, అత్యవసర సిబ్బంది నియామకం, 1912 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ వంటి చర్యలు చేపట్టామని సీఎండీ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉత్సవాలు ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగేలా టీజీఎస్పీడీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ డా. ఎన్. నరసింహులు, సీఈ కరుణాకర్ బాబు, సీఈ గోపయ్య, డీఈ సైఫాబాద్ గోపి, డీఈ గోపాలకృష్ణ, ఏఈ లక్ష్మయ్య, సివిడి హరి సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, టీజీఎస్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

# 1.33 లక్షల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన హెచ్‌ఎండీఏ

హైదరాబాద్, సెప్టెంబర్ 13, జన తెలంగాణ

గణేష్ ఉత్సవాల సందర్భంగా పర్యావరణహిత విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఉద్దేశంతో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) 1,33,000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసింది. సెప్టెంబర్ 13, 2026 నాటికి హెచ్‌ఎండీఏ మొత్తం 1,33,000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసింది. ఇందులో 8 అంగుళాల పరిమాణం గల 80,000 విగ్రహాలు, 1 అడుగు పరిమాణం గల 53,000 విగ్రహాలు ఉన్నాయి. భక్తులు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గణేష్ ఉత్సవాలను బాధ్యతాయుతంగా నిర్వహించేందుకు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను



వినియోగించేందుకు ప్రోత్సహించడమే మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ప్రధాన ఉద్దేశం. ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పర్యావరణహిత విధానాలను పాటించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు హెచ్‌ఎండీఏ పలు కార్యక్రమాలను చేపడుతోంది. పజలు, భక్తులు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని హెచ్‌ఎండీఏ విజ్ఞప్తి చేసింది. తద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించడంతో పాటు హైదరాబాద్ నగరాన్ని మరింత హరిత, పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరింది.

# సభను నడపాలనే చిత్తశుద్ధి లేదు

**● ...శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి ...**

హైదరాబాద్ సెప్టెంబర్ 13 జన తెలంగాణ

...కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ,డొల్లతనం మండలి సమావేశాల్లో బయట పడిందనీ ధ్వజమెత్తారు
..సభను నడపాలనే చిత్తశుద్ధి లేదని తేలిపోయింది
..ప్రభుత్వ అవసరాల కోసం సభ జరిపిందని
..హామీల అమలు పై చిత్తశుద్ధి కనిపించలేదన్నారు
..మేము నిర్బంధించబడ్డామా అనే అనుమానం కలిగింది
..నేను స్పీకర్ గా కూడా పనిచేశాను
..ఉమ్మడి రాష్ట్రం లో కూడా ఇంతటి పోలీసు బలగాల మోహరింపు లేదనీ
..లోపల మార్షల్స్ మోహరించారు
..ఛైర్మన్ మా వైపు చూడలేదు
...లైవ్ ప్రసారాల్లో కూడా మాపై వివక్ష కొనసాగిందనీ వివరించారు
..మేము మాట్లాడినపుడు కూడా సరిగా చూపలేదు
..మా ప్రశ్నలకు మంత్రుల సమాధానాలు సరిగా లేవు
..బీ ఏ సీ లో జరిగిన నిర్ణయాలకు విలువ లేదు
...ఆరు రోజుల్లో ఏ ఒక్క షార్ట్ డిస్కషన్ సరిగా జరగలేదు
...బిల్లుల ఆమోదానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది
...ప్రతిరోజూ వాయిదా తీర్మానాలు ఇచ్చాము ..ఆరు రోజుల్లో ఆరు వాయిదా ప్రతిపాదనలు చేశాం .అన్నీ తిరస్కరించారనీ
...20 అంశాలు మేము చర్చకు ప్రతిపాదించినా ప్రభుత్వం పట్టించుకోలేదు
..వెయ్యి రోజుల పాలన లో ఏమీ చేయలేదు కనుక చర్చకు భయపడిందన్నారు
..ప్రభుత్వం దుర్మార్గం గా భాధ్యతరాహిత్యం గా వ్యవహరించింది
..సీఎం రేవంత్ రెడ్డి మండలి జరిగిన తీరుకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు
..అసెంబ్లీ బయట మా ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీల ను పోలీసులు అడ్డుకోవడం కుట్ర
..నేను పింక్ టీ షర్ట్ వేసుకున్నా నన్ను సభ లోనికి వెళ్ళ నివ్వలేదనీ
...ముందస్తు ప్రణాళిక లో భాగం గానే మమ్మల్ని మొదటి రోజు సభ లోకి రానివ్వలేదు
..మా ఇద్దరు సభ్యులను చర్చ లేకుండానే సస్పెండ్ చేశారనీ మండిపడ్డారు
...ఓటింగ్ జరిగితే పార్టీ మారిన ఎమ్మెల్సీ ల పై వేటు పడుతుందని మూజు వాణి ఓటు తో సస్పెండ్ చేశారు
...మూడు నిమిషాల్లో సస్పెన్షన్ ప్రక్రియ ముగించారు
..సభ హుందాతనాన్ని వమ్ము చేశారనీ ఆరోపించారు
..ఎన్ని రోజులైనా సభ జరుపుతామనీ ,ఏ సమస్యనైనా చర్చిస్తామని చెప్పిన పాలకపక్షం పారి పోయింది
..క్యూర్ బిల్లు 463 పేజీలు ఉంది ..సభ్యులకు ఆ బిల్లును చదువుకునే సమయం ఇవ్వకుండానే చర్చ పెట్టారన్నారు
..క్యూర్ బిల్లును సెలెక్ట్ పంపాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం వినలేదు
..నిన్న క్వశ్చన్ అవర్ ను నాలుగున్నర గంటలు జరిపారు .ఇదేనా పద్ధతి
..అధికార పక్షం ,మంత్రులకు అనుకూలంగా చైర్మన్ వ్యవహరించారు .మా గొంతు నొక్కారు
...ప్రభుత్వానికి ఛైర్మన్ పలు సూచనలు చేయడం అభినందనీయం అని తెలిపారు
..అలాంటి చైర్మన్ ప్రజాసమస్యలు చర్చించాలని ప్రభుత్వానికి




చెప్పక పోవడం శోచనీయం అని
..ఢిల్లీ కి మూటలు భూ అక్రమణలే సీఎం కు ప్రాధామ్యాలు గా మారాయి
...పద్దెనిమిది గంటలు పని చేస్తున్నా అనే సీఎం ఏ ఒక్క మంచి పనైనా చేశారనీ విమర్శించారు
....ఎమ్మెల్సీ సురభి వాణి దేవీ ....
...మా మహిళా ఎమ్మెల్యేలకు ఘోరమైన అవమానం జరిగింది అని
..ఇక్కడ న్యాయం జరగపోతే ఢిల్లీకి వెళ్ళాం .అది తెలంగాణ కు అవమానం కాదా ?
..40 మంది ప్రజా ప్రతినిధుల చుట్టూ 500 మంది పోలీసులను మోహరిస్తారా ?
..ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలకు ఇచ్చే గౌరవం ఇదేనా ?
..463 పేజీలున్న బిల్లు ఇచ్చి చదువుకునే టైమ్ ఇవ్వరా ?
..చైర్మన్ బిల్లు ప్రవేశ పెట్టినట్టు ప్రకటించిన తర్వాత క్యూర్ బిల్లు కాపీలను మాకు అందజేశారనీ తెలిపారు
..మానవ మాత్రులకు నిమిషాల్లో 463 పేజీలు చదవడం సాధ్యమా ?
..అంత ప్రాధాన్యం ఉన్న బిల్లును మమ అనిపించారు
..ప్రహసనం లా మండలి జరిగిందనీ గుర్తు చేశారు
.....ఎమ్మెల్సీ దేశ పతి శ్రీనివాస్ ...
..అనేక ఆంక్షలు ఉన్నా దొరికిన కొద్ది సమయాన్ని మండలిలో వాడుకున్నాం
..శాసన మండలిని ధూమ్ ధామ్ కు వేదికగా మార్చుకున్నాం అని తెలిపారు
..వెయ్యి రోజుల పాలన పై సభల్లో చర్చిస్తామని సీఎం ఎందుకు పారిపోయారనీ మండిపడ్డారు
..కృష్ణా జలాల్లో అన్యాయం పై ఎందుకు చర్చించలేదు
..హామీల అమలు పై చర్చ జరగలేదు
..సాధించిన విజయాలు లేవు కనుక పాలకపక్షం మాతో సంఘర్షణాత్మక వైఖరి అవలంభించారన్నారు
..కేసీఆర్ మొదటి కేబినెట్ లోనే 43 నిర్ణయాలు తీసుకున్నారు
..రేవంత్ రెడ్డి ప్రజలకు మేలు చేసే ఒక్క మంచి నిర్ణయమైనా తీసుకున్నారా ?
..బూతులు తప్ప రేవంత్ ప్రజలకు ఏం ఇచ్చారు
..కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తే ఇపుడు సీఎం గ్రామం లోనే కరెంటు కోసం ఉద్యమిస్తున్నారనీ
..సలకాలు గాల్చి వాతలు ఎవరికి పెట్టాలి రేవంత్ రెడ్డి ?హామీలు నెరవేర్చని నీకు కాదా ?
..అన్ని విలువలు దిగజార్చి ప్రగతి పునాదులు ధ్వంసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు
..కంచెలు లేని పాలన అన్నావ్ ..సభ్యుల సస్పెన్షన్లు ఉండవు అన్నావ్ ..ప్రజాస్వామ్యం ఏడో గ్యారంటీ అన్నావ్
..ఏమయ్యాయి రేవంత్ రెడ్డి
..రేవంత్ రెడ్డి ది విజన్ లేని పాలనే కాదు .వజన్ లేని పాలన కూడా
..పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నులమడం పై మా గోరటి వెంకన్న శ్రవణ్ గట్టిగా నిలదీశారు
..వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టమని ప్రభుత్వం తో చెప్పించగలిగాం అని పేర్కొన్నారు
...తెలంగాణ ఉద్యమ కారులకు కొండంత అండగా ఉన్న హరీష్ రావు పై ఉద్యమం తో సంబంధం లేని వారు మాట్లాడతారా
..డబ్బు ఉన్న మదం తో మాట్లాడుతున్నారనీ
..దొర పోకడలు మీ హావభావాల్లోనే కనిపిస్తున్నాయి
..ఉద్యమ కారులు మీ లాంటి వాళ్ళు ఉద్యమం లో రాకపోవడం వల్ల తెలంగాణ బిడ్డలు చనిపోయారనీ ఆరోపించారు
...ఉద్యమానికి యవ్వనాన్ని వారి జీవితాన్ని ధార పోసిన వ్యక్తుల గురించా మాట్లాడేది ?
..ఒక్క సారి అధికారం వస్తే ఇన్ని కుట్రలా ?
..తెలంగాణ చరిత్ర ను మార్చడం ఎవ్వరికీ సాధ్యం కాదనీ
..సమస్యలు తెచ్చిపెట్టడం తప్ప కాంగ్రెస్ వాళ్ళు ఏం సాధించారు ?
..తెలంగాణ లో లేని సంఘర్షణలు సృష్టించకండి
..సూర్యుడి మీద ఉమ్మి వేస్తె వారి మీదే పడుతుందనీ విమర్శించారు
..కేసీఆర్ ఇంటి మీదకే దాడికి వెళతారా ?ఇంత కన్నా దుర్మార్గం ఉంటుందా ?
..రేవంత్ పతనం మొదలైందన్నారు
.....ఎమ్మెల్సీ ఎల్ .రమణ ....
...సాంకేతికంగా సభ నిర్వహించాలి కనుక నిర్వహించాలి అన్నట్టు సమావేశాలు నడిపారన్నారు
...సమావేశాల ప్రారంభం రోజున అసెంబ్లీ గేట్ 3 దగ్గర పోలీసులు ప్రవర్తించిన తీరు దుర్మార్గం అని తెలిపారు
..మా సభ్యుల పై జరిగిన అమానుషం పై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయనీ
..మా ఎమ్మెల్యేల పై లైంగిక వేదింపుల కేసు పెట్టడం ప్రజాస్వామ్య చరిత్ర లో చీకటి రోజు
..కేసీఆర్ ఇంటి మీద దాడికి పిలుపునివ్వడం దుర్మార్గమైన చర్య అని
..కేసుల మీద కేసులు పెట్టి ప్రతిపక్షాన్ని వేధించారు
..సభను ప్రశాంతంగా నడపాలనే ఆలోచన ప్రభుత్వానికి మొదటి నుంచి లేదు కనుకే .పోలీసులను వాడుకుని మాపై దారుణాలకు ఒడి గట్టారనీ అన్నారు
..మా ఇద్దరు సభ్యులను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం
..ఎమర్జెన్సీ ని తలపింప జేసేట్టు ప్రవర్తించారనీ
..రేవంత్ పాలన చీకటి పాలన
..ఎన్ని అడ్డంకులు సృష్టించినా మా పోరాటం ఆగదనీ పేర్కొన్నారు

# 2.545 కేజీల గంజాయి పట్టివేత..

హైదరాబాద్ సెప్టెంబర్ 13 జన తెలంగాణ



మాదాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒరిస్సా ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న 2.545 కేజీల గంజాయిని పట్టుకున్నారు. డిడిఎఫ్ కుత్బుల్లాపూర్ మరో కేసులో 270 గ్రాముల గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసుల్లో ప్రదీప్ గూగల్, షరీఫుల్ అనే ఇద్దరినీ అరెస్ట్ చేసి కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

# శంషాబాద్ ప్రాంతంలో గోవా కర్ణాటక బస్సుల తనిఖీలు..

జన తెలంగాణ సినిమా

రాజేంద్రనగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శంషాబాద్ ప్రాంతంలో గోవా కర్ణాటక ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి బస్సులను తనిఖీలు చేశారు. షాపూర్ గేట్ వద్ద బస్సులను అన్నింటిని తనిఖీలు చేసిన గంజాయి మద్యం బాటిళ్లు ఏమి పట్టుబడలేదు. ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలో భారీగా బెల్లం పట్టివేత..

హైదరాబాద్ సెప్టెంబర్ 13 జన తెలంగాణ



ఫ్యూచర్ సిటీలో లోని ఎక్సైజ్ స్టేషన్ ఇబ్రహీంపట్నం పరిధిలో ఎక్సైజ్ పోలీసులు ఒక ఇంట్లో నిల్వచేసిన 1860 కేజీల బెల్లం 1160 కేజీల ఆలయంలో స్వాధీనం చేసుకున్నారు.
పట్టుకున్న బెల్లం ఆలం విలువ రూ. 3 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.
ఈ నిల్వచేసిన బెల్లం ఎవరిదైన విషయంపై ఎక్సైజ్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

# 580 గ్రాములు గంజాయి పట్టివేత..

హైదరాబాద్ సెప్టెంబర్ 13 జన తెలంగాణ



గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్నపూర్ణ టెంపుల్ కార్వాన్ రోడ్ లో గంజాయి అమ్మకాలు జరుపుతున్న వ్యక్తిని ఎస్టిఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ కేసులో 580 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అమ్మకాలు జరుగుతున్న రాజేందర్ సింగ్ (38) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. గంజాయిని నిందితుని గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ టి ఎఫ్ ఎ టీం సి ఐ నాగరాజు తెలిపారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు

హైదరాబాద్ సెప్టెంబర్ 13 జన తెలంగాణ

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు.

# ఆకాశానికి విమాన ఛార్జీలు

## గిరాకీ పెద్దగా లేకున్నా మండుతోన్న టికెట్ ధరలు




**2025 మార్చి-2026 జూన్ మధ్య 20.5% పైకి**

ఈనాడు వాణిజ్య విభాగం

72 దేశీయ మార్గాల్లో 2025 మార్చి నుంచి 2026 జూన్ మధ్య సగటు విమాన ఛార్జీలు 20.5 శాతం మేర పెరిగాయి. ఇవి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇచ్చిన అధికారిక గణాంకాలు. ఈ పెరుగుదల 35 శాతం వరకూ ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

### ఒకప్పుడు... ఇప్పుడు...

| ఏడాది కిందట సగటు విమాన ఛార్జీలు | ఇప్పుడు |
| --- | --- |
| ₹5,000 - 5,500 | ₹7,000 - 7,500 |

ఇది కేవలం ఒక అంచనా మాత్రమే. విమాన మార్గం, బయలు దేరే సమయాన్ని బట్టి ఇవి ఇంకా ఎక్కువ ఉండొచ్చు.

### ఇప్పట్లో విమాన ఛార్జీలు తగ్గేలా కనిపించడం లేదు

ఒక పక్క దేశీయ ప్రయాణికుల రద్దీ తగ్గుతున్నా, విమానయాన సంస్థలు మాత్రం ఛార్జీలను తగ్గించకపోగా, పెంచుతున్నాయి. గిరాకీ ఎంత వేగంగా తగ్గుతోందో, అంతకంటే ఎక్కువ వేగంగా సర్వీసులను తగ్గించుకుంటున్నాయి. దీంతో ఛార్జీలను తగ్గించాల్సిన అవసరం లేకుండా చేసుకుంటున్నాయి.

### సర్వీసులు 38% దాకా తగ్గాయి

దేశీయ ప్రయాణికుల రద్దీ జనవరి-జులైలో అంతక్రితం ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 0.64 శాతం పెరిగింది. అయిదేళ్లలోనే ఇది అతి తక్కువ వృద్ధి. జులైలో రద్దీ 5% మేర తగ్గింది. అయితే విమానయాన సంస్థలు ఇంత కంటే వేగంగా తమ సర్వీసులను తగ్గించాయి.

- జులైనే తీసుకుంటే స్పైస్‌జెట్ 38% మేర కోత
- ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్, ఇండిగో కూడా 3-19% మేర కోత

సర్వీసులు తగ్గితే, సహజంగా తక్కువ సీట్లు అందుబాటులో ఉంటాయి. అప్పుడు గిరాకీ తగ్గినా, ఛార్జీల ధరలు పెరుగుతాయన్నమాట.

గత కొద్ది నెలలుగా 15 రోజుల ముందు బుకింగ్ ధోరణి చూస్తే టికెట్ ధరలు కనీసం 35 శాతం అధికంగా ఉండడం పరిస్థితికి అద్దం పడుతోంది.

### విమాన ఇంధన ధర ప్రియం కావడమూ..

రద్దీ తగ్గడం, సర్వీసుల కోత విషయాన్ని పక్కనపెడితే విమానయాన సంస్థలకు పెరిగిన ముడి చమురు ధరల రూపంలో ఇబ్బందులు ఎదురుమతున్నాయి.

- ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఏటీఎఫ్) ఖర్చులు ఎక్కువ
- పాకిస్థాన్ గగనతలంపై ఆంక్షలు, పశ్చిమాసియా సెగలు చల్లారకపోవడం వల్ల అదనపు ఇంధనం అవసరం
- దీని వల్ల సర్వీసుల్లో కోత.

### సర్వీసుల గణాంకాలు

2024 జులైతో పోలిస్తే ఈ ఏడాది జులైలో **10,000** వరకు సర్వీసులు తగ్గాయి

2022 జులైలో కరోనా కారణంగా డిపార్చర్లు **75,875** కు పరిమితం

### అయినా ఖాళీగా ఏం వెళ్లట్లేదు

గడ్డు పరిస్థితుల్లో విమానయాన సంస్థలు చేపట్టిన ఈ చర్యల వల్ల ప్రయాణికుల సీట్ల భర్తీ (పీఎల్ఎఫ్) బాగుంది.

**85.3%** ఈ ఏడాది జులైలో ప్రతీ 100 సీట్లకు **85.3** సీట్లు భర్తీ అయ్యాయి.

- వర్షాకాలం అయినా ఈ స్థాయిలో భర్తీ కావడానికి సర్వీసులు తగ్గడం కారణం.
- ఏప్రిల్-జూన్‌లో విమాన టికెట్ల వ్యాపారం వృద్ధి చెందిందని ప్రయాణ బుకింగ్ వ్యాపార సంస్థలు చెబుతున్నాయి.

మొత్తం మీద గిరాకీపైనే కాకుండా, విమానయాన సంస్థలు ఎన్ని సీట్లు మార్కెట్లో అందుబాటులోకి తీసుకొస్తున్నాయన్న దానిపై ఛార్జీలు ఆధారపడతాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇప్పట్లో ఛార్జీల తగ్గింపు దిశగా విమానయాన కంపెనీలు ఆలోచించకపోవచ్చు.

# మనీ మ్యూల్ ఖాతాలకు కొత్త నిబంధనలు

హైదరాబాద్: సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలు, అక్రమ లావాదేవీలకు ఉపయోగించే మనీ మ్యూల్ ఖాతాల నియంత్రణకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొత్త నిబంధనలను సిద్ధం చేసింది. సైబర్ నేరాల ద్వారా వచ్చిన సొమ్మును బదిలీ చేసేందుకు వాడే అనుమానాస్పద ఖాతాలపై బ్యాంకులు విధించే తాత్కాలిక డెబిట్ హోల్డ్‌కు గరిష్ఠంగా 60 రోజుల గడువును ప్రతిపాదించింది. బ్యాంకులు, ప్రజల నుంచి అక్టోబరు 2 వరకూ సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానించింది. వీటన్నింటి పరిశీలన అనంతరం తుది మార్గదర్శకాలను 2027 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తారు. కావాలనుకుంటే బ్యాంకులు ముందుగానే అమలు చేయవచ్చు.




**రూ.1,000 దాటితే..**

కృత్రిమ మేధ (ఏఐ) ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ (ఎమ్ఎల్) సాంకేతికతల ద్వారా అనుమానాస్పద నగదు బదిలీలను బ్యాంకులు గుర్తిస్తాయి. రూ.1,000 లేదా అంతకంటే ఎక్కువ మొత్తంతో ఉన్న సందేహాస్పద బదిలీలను గుర్తించిన వెంటనే బ్యాంకులు తాత్కాలికంగా డెబిట్ హోల్డ్ విధించవచ్చు. ఖాతాదారు సాధారణ లావాదేవీలకు భిన్నంగా ఉండటం, ఖాతాలో పెద్ద మొత్తంలో నిధులు జమ కావడం, ఇప్పటికే సైబర్ నేరాల జాబితాలో ఉన్న ఖాతాలతో సంబంధం ఉండటం ఆధారంగా వీటిని గుర్తిస్తారు. అనుమానం ఉన్న మొత్తానికే హోల్డ్‌ను పరిమితం చేయడం సాధ్యమైనప్పుడు, ఖాతాను నిలిపివేయాల్సిన అవసరం ఉండదు. ఖాతా స్థాయిలో హోల్డ్ విధించడం చివరి ప్రత్యామ్నాయంగా, అదీ అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ఉండాలని ముసాయిదా స్పష్టంగా పేర్కొంది.

**20 రోజుల గడువు**

డెబిట్ హోల్డ్ విధించిన వెంటనే బ్యాంకు ఖాతాదారుడికి కారణాలు, తొలగించుకునే విధానం, సంప్రదించాల్సిన అధికారి వివరాలను తెలియజేయాలి. లావాదేవీ లేదా ఖాతా నిజమైనదేనని వివరించేందుకు ఖాతాదారుడికి 20 రోజుల సమయం ఇవ్వాలి. వివరణ అందిన తర్వాత బ్యాంకు దాన్ని పరిశీలించి, 10 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలి. వివరణ రాకపోతే హోల్డ్ విధించిన తేదీ నుంచి 30 రోజుల్లోగా బ్యాంకు నిర్ణయం తీసుకోవాలి.

ఖాతాదారుడు ఇచ్చిన వివరణ సంతృప్తిగా ఉంటే బ్యాంకు హోల్డ్‌ను వెంటనే తీసేయాలి. వివరణలో అనుమానాలుంటే, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ ద్వారా పోలీసులకు తెలియజేయాలి. విచారణ అధికారి నుంచి హోల్డ్‌ను కొనసాగించాలని ఆదేశాలు వస్తే, వెంటనే బ్యాంకులు వాటిని అమలు చేయాలి. కేసును పోలీసులకు పంపిన తేదీ నుంచి 30 రోజుల్లోగా హోల్డ్ కొనసాగించాలనే ఆదేశాలు రాకపోతే, 31వ రోజున హోల్డ్‌ను తీసేయాలి.

పోలీసులు, లేదా విచారణ అధికారుల నుంచి ఆదేశాలు లేని పరిస్థితుల్లో తాత్కాలిక డెబిట్ హోల్డ్ గరిష్ఠంగా 60 రోజులు మాత్రమే ఉండాలి. ఇందులో మొదటి దశలో బ్యాంకు పరిశీలన, ఖాతాదారుడు వివరణ ఇచ్చే సమయం కలిసి 30 రోజులు, ఆ తర్వాత దర్యాప్తు సంస్థ నుంచి వచ్చే ఆదేశాల కోసం మరో 30 రోజులు కలిసి ఉంటాయి.

# ఏఐ స్పీడుకు కళ్లెం వేయాల్సిన టైమొచ్చింది: టెక్ దిగ్గజాలు

కృత్రిమ మేధ శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న తీరు ఆందోళన కలిగిస్తోంది. రానున్న పదేళ్లలో 10 శాతానికి పైగా మనుషులు ఏఐ కారణంగా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ఆంత్రోపిక్‌కు చెందిన పరిశోధకుడు ఇవాన్ హుబింగర్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ సైతం కృత్రిమ మేధతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ఈ సాంకేతిక వేగానికి ఇకనైనా కళ్లెం వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల పెంపును తగ్గించాలని కంపెనీలను కోరారు. ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్, ఎక్స్‌ఏఐ అధిపతి ఎలాన్‌మస్క్ సైతం డారియో అభిప్రాయానికి మద్దతు పలికారు.

స్వయంగా తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునే సూపర్‌ఇంటెలిజెన్స్ వ్యవస్థలను రూపొందిస్తుండడంతో.. తమను తాము మెరుగుపరుచుకునే సామర్థ్యం ాా× వ్యవస్థల్లో పెరుగుతోందని డారియో ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో కృత్రిమ మేధకు చెందిన ఏజెంట్లు బాహ్య వ్యవస్థలను యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తున్న విషయాలను గుర్తు చేశారు. ఏఐని ఇలాగే వదిలేస్తే అది త్వరలోనే స్వయంప్రతిపత్తి గల వ్యవస్థలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో 6-12 నెలల్లో ఆ సమూహం మొత్తం ఇంటర్నెట్‌ను స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదే జరిగితే కొన్ని వందల బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.

మనీ మ్యూల్ ఖాతాలకు కొత్త నిబంధనలు

అయితే, తాను సాంకేతిక పురోగతిని పూర్తిగా నిలిపివేయాలని చెప్పట్లేదన్నారు. దానికి బదులుగా, కంపెనీలు తమ మోడళ్ల భద్రతను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి ఏఐ కంపెనీలకు మరింత సమయం అవసరమని డారియో పేర్కొన్నారు. కృత్రిమ మేధ వేగానికి బ్రేకులు వేయడానికి మూడు-దశల ప్రణాళిక ను వివరించారు. ఇరాన్‌కు మద్దతిస్తోన్న యెమెన్‌లోని హూతీలు క్షిపణులను అభివృద్ధి చేయడానికి తమ ఏఐ చాట్‌బాట్ క్లాడ్‌ను ఉపయోగిస్తున్నట్లు ఆంత్రోపిక్ (ూత్ష్త్రతీశీజూఱఛ) ఇటీవల తమ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలో డారియో తాజా హెచ్చరికలు చేయడం గమనార్హం.

డారియో సూచించిన పరిష్కారాలు..

ఏఐ వినియోగంలో భద్రతను ధ్రువీకరించడానికి.. కంపెనీలలో నిరంతరం పర్యవేక్షించే స్వతంత్ర భద్రతా నిపుణుల నియామకం.

భద్రతా ప్రమాణాలను నెలకొల్పడానికి, అనియంత్రిత అభివృద్ధిని నిరోధించడానికి అగ్రగామి ఏఐ సంస్థల మధ్య సమన్వయం.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
సినిమా
తెలుగు దిన పత్రిక

సోమవారం సెప్టెంబర్ 14,2026

www.trinetnews.com

# నేనూ బాడీ షేమింగ్ ఎదుర్కొన్నా.. బరువు ఎలా తగ్గానంటే?: ఉపాసన



ప్రముఖ వ్యాపారవేత్త, రామ్ చరణ్ సతీమణి ఉపాసన తన ఫిట్‌నెస్ ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. 18ఏళ్ల వయసులోనే ఆమె 95 కిలోల బరువు ఉండేవారట. చరణ్‌తో పెళ్లి సమయంలోనూ తను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపారు."అమెరికాలో చదువుకునే రోజుల్లో కుటుంబానికి దూరంగా ఉండటం వల్ల బెంగగా ఉండేది. ఆ ఒత్తిడి నుంచి బయట పడేందుకు ఎక్కువగా తినేదాన్ని. దానివల్లే 18 ఏళ్ల వయసులో 95 కిలోల బరువు పెరిగా. ఆ తర్వాత బరువు తగ్గేందుకు చాలామంది డైటీషియన్లను కలిశా. రకరకాల డైట్లు ప్రయత్నించా. చివరికి అన్నం, గోధుమలకు బదులుగా ఓట్స్, హై ప్రొటీన్ ఆహారం తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపించింది. కాలేజీకి నడుచుకుంటూనే వెళ్లేదాన్ని. అలా రోజూ 10 వేల అడుగులు నడవడం అలవాటు చేసుకున్నా"అజిత్‌పై రాధిక ప్రశంసలు.. త్రిషతో సెల్ఫీ వైరల్ "చరణ్ తో వివాహం జరిగిన సమయంలోనూ నా బరువుపై బాగా కామెంట్లు వచ్చాయి. 'చరణ్‌కు ఆమె తగిన జోడీ కాదు.. చాలా లావుగా ఉంది' అంటూ కొందరు కామెంట్లు చేశారు. మొదట్లో ఆ మాటలకు చాలా బాధపడేదాన్ని. కానీ, ఆ తర్వాత వాటి వల్లే మానసికంగా దృఢంగా మారాను. నా వాళ్లు ఏమనుకుంటున్నారు అనేది మాత్రమే నాకు ముఖ్యం. విమర్శలను పట్టించుకోకుండా వాటిని ఎలా ఎదుర్కోవాలో ఇప్పుడు బాగా తెలిసింది" అని ఉపాసన పేర్కొన్నారు.తాన నిద్రలేమితో బాధపడుతున్నట్లు కూడా ఆమె వెల్లడించారు. తనకు, తన తల్లికి ఇద్దరికీ రోజుకు నాలుగు గంటలకు మించి నిద్ర పట్టదని, దీనివల్ల త్వరగా అలసిపోతానని చెప్పారు. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని త్వరలో ఓ 'స్లీప్ క్లినిక్'ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్ని సప్లిమెంట్స్ వాడినా, ఎంతమంది నిపుణుల సలహాలు తీసుకున్నా.. జీవనశైలి మార్పు అనేది పూర్తిగా మన మైండ్‌సెట్‌పైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు."మానసిక ప్రశాంతత కోసం చరణ్‌తో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటాను. దీపక్ చోప్రా కోర్సులకు, సద్గురు జగ్గీ వాసుదేవ్ ప్రవచనాలు ఎక్కువగా వింటాను. ఒక నటుడిగా చరణ్ ఎప్పుడూ ఫిట్‌గా ఉండాలి కాబట్టి.. ఇద్దరం కలిసే వర్కవుట్స్ చేస్తాం. కొత్త డైట్స్ పాటిస్తాం" అని ఉపాసన తెలిపారు. కాగా, చరణ్–ఉపాసన దంపతులకు మూడేళ్ల వయసున్న కూతురు క్లీంకారతో పాటు, ఈ ఏడాది (2026) జనవరిలో కవలలు (శివరామ్, అన్వీరా దేవి) జన్మించిన సంగతి తెలిసిందే.



# కాకా.. ధూమ్ ధమాకా!

అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డేమారి, నరేశ్ ప్రధాన పాత్రధారులుగా బద్రప్ప గాజుల తెరకెక్కించిన చిత్రం 'క్రేజీ కళ్యాణం'. బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ చిత్రం నుంచి పెళ్లి బరాత్ గీతాన్ని విడుదల చేశారు. "కాకా ధూమ్ ధమాకా.. లగ్గం ఇంట్ల పందిర్లే పడ్డాక" అంటూ హుషారుగా సాగిన ఈ పాటకు సురేశ్ బొబ్బిలి స్వరాలు సమకూర్చడమే గాక స్వయంగా ఆలపించారు. కాసర్ల శ్యామ్ సాహిత్యమందించారు. ఈశ్వర్ పెంటి నృత్యరీతులు అందించారు. ఈ పాటలో అనుపమ వేసిన హుషారైన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి కూర్పు: శ్రావణ్ కటికనేని, ఛాయాగ్రహణం: శ్యామ్ దూపాటి.



# టొరంటో అంతర్జాతీయ చిత్రోత్సవంలో... డోరతి

కథానాయిక కీర్తి సురేశ్, సనంత్, రిషికాంత్ ప్రధాన పాత్రాధారులుగా రూపొందిన తమిళ సినిమా 'డోరతి'. కార్తిక్ సుబ్బరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని గునీత్ మోంగా కపూర్, అచిన్ జైన్, జ్యోతిదేశ్‌పాండే సంయుక్తంగా నిర్మించారు. తాజాగా ఈ సినిమా టొరంటో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం(టిఫ్)2026లో ప్రదర్శితమైనట్లు సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది చిత్రబృందం. ప్రీమియర్ అనంతరం ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి స్టాండింగ్ ఒవేషన్ లభించింది. దీంతో సినీ బృందం ఇన్‌స్టాలో 'ఈ క్షణాన్ని పంచుకోవడం మరపురానిది. ఈ చిత్రానికి జీవం పోసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అనే క్యాప్షన్‌తో ఫొటోలని పంచుకుంది. దశాబ్ద కాలంలో టిఫ్‌లో ప్రదర్శితమైన తొలి తమిళ చిత్రంగా నిలిచింది 'డోరతి'. 90ల కాలంలో చిన్ననాటి ఇద్దరు స్నేహితులు, వారికి పరిచయమైన డోరతి అనే మహిళ చుట్టూ తిరిగే కథ ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. ఈ సినిమా ఈ నెల 25న థియేటర్లలోకి రానుంది.


# డిమాండ్ చేస్తే యాక్షన్‌కీ వెనకాడను!

"అడుక్కునే వాళ్లకి కూడా ఆదివారం ఉంటుంది కానీ ఈ అప్పుల వాళ్లకి ఉండదు" అంటున్నారు చిట్టిబాబు. మరి ఆయనెవరు.. తన కుటుంబ కథేంటి? తెలియాలంటే 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' చూడాల్సిందే. వెంకటేశ్ కథానాయకుడిగా త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. శ్రీనిధి శెట్టి కథానాయిక. నారా రోహిత్, నివేదా పేతురాజ్, సత్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా అక్టోబరు 2న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు."డబ్బుకీ.. సబ్బుకీ ఓ పోలికుంది. మొదటిది చూస్తుండగానే కరిగిపోద్ది.



రెండోది ఆలోచించేలోపే అరిగిపోద్ది" అంటూ చిట్టిబాబుగా వెంకీ చెప్పే డైలాగ్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం అలరించేలా సాగింది. సగటు మధ్యతరగతి ఉద్యోగిగా చిట్టిబాబు జీవితాన్ని.. భార్య చేసే అప్పుల వల్ల తను పడే తిప్పల్ని ఈ ప్రచార చిత్రంలో ఫన్నీగా చూపించారు. వాళ్లంతా అకస్మాత్తుగా ఒక్కరాత్రిలో ధనవంతులుగా మారడం.. దానివల్ల ఆ కుటుంబానికి ఎదురైన చిక్కులు.. అందులో నుంచి బయట పడేందుకు భార్యాబిడ్డలతో కలిసి చిట్టిబాబు చేసిన సాహసాలు టీజర్‌లో ఆసక్తిరేకెత్తించాయి."నాకు ఫ్యామిలీ ఇమేజ్ ఉందని నాకు తెలుసు. కానీ, సిట్యువేషన్ డిమాండ్ చేస్తే యాక్షన్ చేయడానికి వెనకాడను" అంటూ వెంకీ చేసిన యాక్షన్ హంగామా ఆకట్టుకుంది. "నది గట్టు దాటితే వరదంటారు. అదే సముద్రం దాటితే ఉప్పెనంటారు. కానీ, సామాన్యుడు దాటితే.! బలమైన పదం.. స్ట్రాంగ్ సౌండ్ వచ్చేది మీరే వెతకండి సర్" అంటూ ఆఖర్లో ఓ పోలీసుతో వెంకటేశ్ చెప్పిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాకి సంగీతం: తమన్, కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: రవి కె చంద్రన్.

# అట్లీతో సినిమా సన్నాహాల్లో షారుక్?



'కింగ్' సినిమాతో సెట్స్‌పై బిజీగా ఉన్నారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దీపికా పదుకొణె కథానాయిక. డిసెంబరు 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తర్వాత షారుక్ తదుపరి చిత్రాల గురించి ఇప్పటి వరకూ ఎలాంటి కొత్త కబురు వినిపించనే లేదు. ఈ నేపథ్యంలోనే ఆయన.. దర్శకుడు అట్లీ కాంబోలో వచ్చిన 'జవాన్' చిత్రానికి సీక్వెల్ వస్తుందని గతంలో వార్తలొచ్చాయి. అయితే తాజాగా వీరిద్దరూ మరో కొత్త ప్రాజెక్ట్ కోసం చేతులు కలపనున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ జోరునే కొనసాగిస్తూ వీళ్ల కాంబోలో మరో చిత్రాన్ని రూపొందించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు బాలీవుడ్ సన్నిహిత వర్గాల సమాచారం.

# మనసుకు నచ్చి చేసిన చిత్రం



"కమర్షియల్ లెక్కల్ని దృష్టిలో పెట్టుకోకుండా మనసుకు నచ్చి చేసిన సినిమా 'ఎపిక్" అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. ఇదెక్కడా నిరుత్సాహపరచదని.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందని.. త్వరలోనే సీక్వెల్ చేస్తామని తెలియజేశారు. ఆనంద్ దేవరకొండ – వైష్ణవి చైతన్య జంటగా నటించిన ఈ చిత్రాన్ని ఆదిత్య హాసన్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శివాజీ, వాసుకి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ.. "ఇది ఆదిత్య – కదలి అనే జంట చుట్టూ తిరిగే ప్రేమకథ. దీనికి కొన్ని కుటుంబ భావోద్వేగాల్ని జోడించి దర్శకుడు ఆదిత్య ఈ సినిమాని తెరకెక్కించారు. ప్రీమియర్స్ నుంచే దీనికి మంచి స్పందన లభిస్తోంది. దీంట్లోని కంటెంట్ చూసి ఐదేళ్ల తర్వాత రావాల్సిన సినిమా అంటున్నారు. నేనూ యూఎస్‌లోనే చదువుకోవడం వల్ల ఈ కథకి.. దీంట్లోని ఆదిత్య పాత్రకి.. తండ్రీ కొడుకుల ఎమోషన్‌కి నేను చాలా కనెక్ట్ అయ్యా" అన్నారు. "నా నిజ జీవితంలోని కొన్ని సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని రూపొందించిన చిత్రమిది. ఈ ఫస్ట్ సెమిస్టర్ పూర్తిగా ఆదిత్య కోణం నుంచి సాగుతుంది. యూకేలో ఉండే వాళ్లకి ఈ సినిమా చాలా రిలేట్ అవుతుంది" అన్నారు దర్శకుడు ఆదిత్య హాసన్. "ఈ సినిమా అమ్మాయిలకి చాలా నచ్చుతోంది" అంది నటి వైష్ణవి చైతన్య.

# సడెన్‌గా ఫ్రేమ్‌లోకి వచ్చిన త్రిష.. ముఖం తిప్పేసుకున్న విజయ్.. వీడియో వైరల్



గత కొంతకాలంగా తమిళనాడు సినీ, రాజకీయాల్లో బాగా వినిపిస్తున్న పేరు త్రిష. సీఎంగా విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ పేరు మరింత ట్రెండ్ అయింది. ప్రతిపక్ష నాయకులు సైతం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆ పేరు ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. తాజాగా మరోసారి త్రిష, విజయ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. ప్రస్తుతం సీఎం విజయ్ యూకే పర్యటనలో ఉన్నారు. రేసింగ్ ఈవెంట్స్‌లో భాగంగా సినీ నటుడు అజిత్ కూడా అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు హీరోలు కలుసుకున్నారు. అనంతరం జరిగిన రేసింగ్ ఈవెంట్‌ను విజయ్ గ్యాలరీ నుంచి వీక్షిస్తుండగా సడెన్‌గా త్రిష మధ్యలోకి వచ్చారు. దీంతో విజయ్ కాస్త ఇబ్బందిపడ్డారు. వెంటనే తన ముఖం వీడియోలో పడకుండా పక్కకు తిప్పుకొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది.

# మా కష్టానికి తగ్గ ప్రతిఫలం



'మండాడి' చిత్రంపై తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ తనకెంతో ఆనందాన్నిస్తుందన్నారు నటుడు సూరి. ఆయన.. సుహాస్ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ సినిమాని మతిమారన్ పుగళేంది తెరకెక్కించారు. ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. మహిమా నంబియార్ కథానాయిక. సత్యరాజ్, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సినిమాకి ఇంతటి విజయాన్నిచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు సూరి. "మేము పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కింది. మహిమ, రవీంద్ర పాత్రల గురించి అందరూ మాట్లాడుతున్నారు" అన్నారు నటుడు సుహాస్. నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ మాట్లాడుతూ.. "ప్రతి చోటా హౌస్‌ఫుల్స్ పడుతున్నాయి. దీంట్లోని బోట్ రేసింగ్ సీక్వెన్స్‌ల గురించి అందరూ ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు" అన్నారు. ఈ కార్యక్రమంలో మతిమారన్, మైత్రి శశి, ఎల్రెడ్ కుమార్, మహిమా, రవీంద్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి టీ20..

## అఫ్ఘానిస్థాన్‌పై భారత్ ఘన విజయం




దిల్లీ: అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 157 పరుగుల లక్ష్యాన్ని.. 13.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అభిషేక్ శర్మ 82 పరుగులతో (32 బంతుల్లో) సత్తా చాటాడు. ఇషాన్ కిషన్ 42 రన్స్ చేశాడు. సంజు శాంసన్ 10 పరుగులు మాత్రమే చేశాడు. అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో మహ్మద్ నబీ 2 వికెట్లు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ ఒక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది.
అంతకు ముందు బ్యాటింగ్ చేసిన అఫ్ఘానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 156/8 స్కోరు చేసింది. అజ్మతుల్లా ఒమర్జాయ్ (64) హాఫ్ సెంచరీ బాదాడు. నబీ (33) మినహా మిగతావారంతా విఫలమయ్యారు. అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లు, బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవరి తలో వికెట్ తీశారు. ఇబ్రహీం జద్రాన్ (11), నూర్ అహ్మద్ (0) రనౌటయ్యారు. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో శివమ్ దూబే 21 పరుగులు ఇవ్వడం గమనార్హం.

# క్షమించేస్తా.. ప్రతీకారం తీర్చుకొనే వ్యక్తిని కాదు: స్మృతి మంధాన




ప్రస్తుత భారత మహిళా క్రికెట్‌లో స్మృతి మంధాన సూపర్ స్టార్. ఇటీవలే టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గానూ ఘనత సాధించింది. ప్రస్తుతం ఆసియా కప్ ఫైనల్ కోసం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మంధాన ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొంది. సదరు వ్యాఖ్యాత రాజ్ షమాని అడిగిన ప్రశ్నకు మంధాన కాస్త భావోద్వేగానికి గురైంది. తాను కేవలం క్రికెట్ గురించి మాత్రమే మాట్లాడతానని మంధాన వ్యాఖ్యానించిన వీడియో వైరల్‌గా మారింది.
షమాని: మీ జీవితంలో ఇప్పటి వరకు ఎదుర్కొన్న అత్యంత కఠినమైన రాత్రి ఏది?
కాసేపు ఆలోచించిన మంధాన స్పందిస్తూ.. "వరల్డ్ కప్ గురించి అనుకుంటా' అని వ్యాఖ్యానించింది. ఆ వెంటనే భావోద్వేగానికి గురైంది. "నేను కేవలం క్రికెట్ గురించి మాత్రమే మాట్లాడతా" అని చెప్పిన ఆమె కొవిడ్ సమయం కూడా అత్యంత కఠినమైందిగా పేర్కొంది. గతంలో పలాశ్ ముచ్చల్‌తో పెళ్లి వరకూ వెళ్లిన సంగతి తెలిసిందే. అర్ధంతరంగా రద్దు కావడంతో కొన్నాళ్లు ఆమె మానసికంగానూ ఇబ్బంది పడింది. ఇప్పుడు ఆ ఘటనను గుర్తుకొచ్చి ఉంటుందని పలువురు కామెంట్ చేస్తున్నారు.

**క్షమిస్తా కానీ.. మరిచిపోను**

తన క్యారెక్టర్‌పై మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "ఎవరూ నాకు అంత దగ్గరగా అనిపించరు. కానీ, నాకు చాలా కోపం వస్తుంది. అందుకే నాతో పెట్టుకోవద్దు అనే ధోరణితో ఉండేదాన్ని. నేను మీ దారికి అడ్డురానంత వరకూ.. నా దారికి అడ్డు రావద్దని కోరుకుంటా. నేనేమీ ప్రతీకారం తీర్చుకొనే వ్యక్తిని కాదు. అలాగని వెంటనే మరిచిపోను. ఎవరికీ చెడు మాత్రం చేయను. మనుషులను క్షమిస్తా కానీ... ఆ ఘటనను మరిచిపోను" అని మంధాన తెలిపింది.



ట్రైనెట్ న్యూస్ తెలంగాణ
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# విద్య నేర్పిన గురువును గౌరవించటం ఉత్తమ సంప్రదాయం













హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 13: మాతృదేవో భవ పితృ దేవో భవ ఆచార్య దేవో భవ , తల్లి తండ్రి తరువాత గురువు కూడా దైవ సమానులు గా భావించాలని భారతీయ సంస్కృతి నేర్పిందనీ ప్రముఖులు పేర్కొన్నారు విద్య నేర్పిన గురువును గౌరవించటం ఉత్తమ సంప్రదాయం అని వారు అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై రాధా దేవి సిరిమువ్వల నృత్యాలయ నిర్వహణలో ప్రఖ్యాత నాట్య పండితులు డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ ను రాధా దేవి తన శిష్య బృందం తో కలిసి గురు సత్కారం చేసారు ఆయనకు స్వర్ణ నరసింహ తలాటం, నర్తన సింహ బిరుదు ప్రదానం చేశారు అతిథులు గా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ అధినేత రఘురామ్ ప్రముఖ నటి కృష్ణ వేణి దర్శక నిర్మాత సత్యా రెడ్డి సినీ నటి వనితా రెడ్డి తెలుగు రికార్డ్స్ అధినేత వెంకటా చారి తదితరుల ప్రముఖులు మాట్లాడుతూ దుర్గా ప్రసాద్ సంప్రదాయ నాట్య శైలి ప్రాచుర్యం కోసం విశేష కృషి చేసి రాధాదేవి వంటి వారిని నాట్య రంగానికి అందిస్తూ వున్నారని కొని యాడారు రాధా దేవి మాట్లాడుతూ ఆలయ నాట్యం యజ్ఞ నర్తనం పునర్జీవనం కోసం దుర్గా ప్రసాద్ అవిరళ కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా సుమారు రెండు వందల పైగా కళా కారిణి లు ఆలయ నృత్యం పేరిణి తాండవం ఆంధ్ర లాస్యం కూచిపూడి భరత నాట్య అంశాలు మనోహరం గా నర్తించారు

# అలరించిన భక్తి సంగీత కచేరీ

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 13:
'గానమృత రాగ వాహిని' స్కూల్ ఆఫ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా భక్తి సంగీత కచేరీ ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత గురువు లక్ష్మి కృష్ణప్రియ నిర్వహణలో కళాకారులు ప్రదర్శించిన పలు సంగీత కచేరి అలరించాయి.
మృదంగం: సీతా మహాలక్ష్మి
వయోలిన్: వినయ్ కృష్ణ వాయిద్య
సహకారాన్ని అందించారు.








## నెలాఖరుకు సిరిసిల్ల సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ టార్గెట్ గా రేవంత్ స్కెచ్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,
సెప్టెంబర్ 13: తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు, ఎర్రవల్లిలో పసుపు నీళ్ల అంశంతో ప్రజల్లో పల్చబడిన బీఆర్ఎస్ పై విరుచుకుపడేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. అసెంబ్లీ వేదికగా 22-ఏ అంశంలో గత బీఆర్ఎస్ నిర్వాకం, భూ దోపిడీ, నిషేధిత జాబితాలో పెట్టి భూములను అనుయాయులకు కట్టబెట్టిన తీరుతో డిఫెన్స్లోపడిన బీఆర్ఎస్ ను మరింత ఇరుకునే పెట్టేలా ఈ నెల చివరిలోనే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16తో ముగుస్తున్నాయి. ఆ తర్వాత బీఆర్ఎస్ ను మరింత కార్నర్ చేసేలా కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నది. అందులో భాగంగానే ఈ నెల చివరకు సిరిసిల్లలో భారీ బహిరంగసభ పెట్టి కేటీఆర్ సహా బీఆర్ఎస్ నిర్వాకాన్ని ఎండగట్టాలని సీఎం భావిస్తున్నారు. సిరిసిల్ల, సిద్దిపేటదండ యాత్ర చేస్తానని ప్రకటించి కేటీఆర్, హరీశ్ రావు గుండెల్లో ఇప్పటికే గుబులు సృష్టించారు. వేధింపుల కేసుతో డైలమాలో ఉన్న ఆ నేతలకు రానున్న రోజుల్లో మరింత షాక్ సీఎం రేవంత్రెడ్డి ఆలోచన చేస్తున్నారు. 22-ఏ భూముల విషయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెడదామని భావించిన వారిద్దరికీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉదాహరణలను ప్రస్తావించి గుక్క తిప్పుకోకుండా చేశారన్నది పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల అభిప్రాయం.

**సిరిసిల్లలో కేటీఆర్కు షాక్ ఇచ్చేలా రేవంత్ ప్లాన్**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లలో కేటీఆర్కు షాక్ ఇచ్చేలా ఇప్పటి నుంచే సీఎం రేవంత్ పావులు కదపనున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అక్కడ కేటీఆర్ గెలిచే అవకాశం లేకుండా పొలిటికల్గా ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేయడం మీద సీఎం దృష్టి సారించారు. ఈసారి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కు ప్రధాన ప్రతిపక్ష స్థానం లేకుండా చేస్తానని, కాంగ్రెస్ 90 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి పలు మార్లు వ్యాఖ్యానించారు. కేటీఆర్ ను మరోసారి సిరిసిల్లలో గెలవనీయకుండా చేసే లక్ష్యంతోనే ప్రత్యేకంగా ఆ సెగ్మెంట్ పై సీఎం ఫోకస్ పెట్టనున్నారు. బతుకమ్మ చీరల గోల్మాల్ మొదలు అనేక విషయాల్లో సిరిసిల్ల అంశాన్ని ప్రస్తావించి కేటీఆర్ ఇమేజ్ ను ప్రజల్లో డ్యామేజ్ చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నది. నేరెళ్ల ఇసుక మాఫియా ఆగడాల మొదలు దళితులను లారీలతో తొక్కి చంపించారన్న ఆరోపణల వరకు అన్నింటినీ సిరిసిల్ల సభ వేదికగా సీఎం ప్రస్తావించే అవకాశమున్నది. ఇటీవల నకిరేకల్లో జరిగిన సభ వేదికగా కేటీఆర్కు, హరీశ్రావుకు ఓపెన్ చాలెంజ్ చేసిన
సీఎం రేవంత్ రెడ్డి కాచుకో అంటూ వారిని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ నెల చివర్లో జరిగే సిరిసిల్ల బహిరంగసభను సీఎంతో పాటు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ సహా విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు భారీ స్థాయి ఏర్పాట్లు చేయడంపై దృష్టి పెట్టనున్నారు.

**సిరిసిల్ల, సిద్దిపేట సెగ్మెంట్స్ స్పెషల్ ఫోకస్**

గత ప్రభుత్వం చాలా నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేసి కేవలం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట్లను మాత్రమే అభివృద్ధి చేసిందని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీల్లో బలమైన అభిప్రాయం ఉన్నది.
ఇతర నియోకవర్గాలతో పోలిస్తే ఈ మూడింటికే భారీ స్థాయిలో నిధులు మంజూరయ్యాయని, డెవలప్మెంట్ వర్క్స్ ఎక్కువగా ఆ మూడు చోట్లే జరిగాయని గత ప్రభుత్వంలోనే చాలామంది ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో 2014-23 మధ్యకాలంలో ఈ మూడు నియోజకవర్గాల్లో ఎక్కడెంత నిధులను ప్రభుత్వం కేటాయించిందో సిరిసిల్ల సభ వేదికగా సీఎం ప్రస్తావించే అవకాశముందని విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఇతర
నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేసి కేవలం ఆ మూడింటిమీదనే ప్రభుత్వం ఎందుకు ఫోకస్ పెట్టిందో, సవతి తల్లి ప్రేమ ఎందుకు చూపించిందో సీఎం తన స్పీచ్ ద్వారా ఎండగట్టే చాన్స్ ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## పర్యావరణ హితంగా వినాయక చవితి నిర్వహించాలి

-ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 13:
వినాయక చతుర్థి వేడుకలను పర్యావరణ అనుకూల పద్ధతిలో నిర్వహించుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య వినాయక భక్తులకు పిలుపునిచ్చారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే వినాయక నవరాత్రుల్లో విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ప్రతి కార్యక్రమాన్ని పర్యావరణ హితంగా నిర్వహించాలని కోరారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి భారతీయ సంప్రదాయాలను పరిరక్షించాలని, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజేలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ భక్తి పాటలు, భజనలతో నవరాత్రులను కొనసాగించేలా మంటపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
సాధ్యమైనంత వరకు ఇంటివద్దే నిమజ్జనం చేసుకునేలా ప్రణాళిక చేసుకోవాలని రంగయ్య సూచించారు. భక్తి తత్వానికి విరుద్ధంగా నిమజ్జనం పేరుతో చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను కాలుష్యం చేయవద్దని కోరారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా నిమజ్జన కార్యక్రమాలు జరిగేలా ప్రభుత్వం కూడా తగిన చర్యలు చేపట్టాలని, భక్తులు, మంటపాల నిర్వాహకులు, ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసి పర్యావరణ హిత వినాయక నవరాత్రులకు కృషి చేయాలని ఆయన కోరారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం



# భరతనాట్య విదుషీమణి డా. వసుంధరా దొరస్వామికి

## "పద్మభూషణ్ గురు డాక్టర్ సరోజా వైద్యనాథన్ ఎక్సలెన్స్ అవార్డు" ప్రదానం





**రవీంద్ర భారతి, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 13:** అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భరతనాట్య వింతకమణి, నృత్య దర్శకురాలు, పరిశోధకురాలు డాక్టర్ వసుంధరా దొరస్వామికి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక 'పద్మభూషణ్ గురు డాక్టర్ సరోజా వైద్యనాథన్ ఎక్సలెన్స్ అవార్డు'ను అందజేస్తున్నట్లు నటరాజ్ మ్యూజిక్ ఢ డాన్స్ అకాడమీ (ఎన్ఎండీఏ) ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఈ నెల 26, 27 తేదీల్లో జరగనున్న అకాడమీ వార్షిక ప్రధాన ఉత్సవం 'వైశాఖి నృత్యోత్సవ్' భారతీయ నృత్యోత్సవంలో ఈ అవార్డును అధికారికంగా బహుకరించనున్నారు. బి.ఆర్. విక్రమ్ కుమార్ (విక్రమ్ గౌడ్ బత్తిన) చేత 2000 సంవత్సరంలో స్థాపించబడిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, యునెస్కో, ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్లో అధికారిక పూర్వ సభ్యత్వం కలిగి ఉంది. భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని చాటిచెప్పడానికి, జీవితాంతం ఈ సాంప్రదాయ కళారూపాలను పరిరక్షించి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన దిగ్గజ కళాకారులను సత్కరించడానికి అకాడమీ ఈ 'వైశాఖి నృత్యోత్సవ్' వేడుకలను ఏర్పాటు చేసింది. మైసూరుకు చెందిన డాక్టర్ వసుంధరా దొరస్వామి, ఏడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన
నృత్య ప్రయాణంతో శాస్త్రీయ నృత్య రంగంలో ప్రముఖ ధ్రువతారగా వెలుగుతున్నారు. అష్టాంగ విన్యాస యోగాను భరతనాట్యంతో అనుసంధానించడంలో ఆద్యురాలైన ఈమె, శ్రీ పట్టాభి జోయిస్ వద్ద కఠోర శిక్షణ పొందిన అనంతరం ఈ రెండింటి సంబంధంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. ఈమె రూపొందించిన 'పాంచాలి', 'గంగా లహరి', మరియు 'సామ వేద' వంటి ఒంటరి (సోలో) నృత్య రూపకాలు విశేష ప్రజాదరణతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. డాక్టర్ దొరస్వామి కళా ప్రయాణం సంగీత నాటక అకాడమీ అవార్డు, శంతల అవార్డు మరియు అమెరికాలోని లూయిస్విల్లే (కెంటుకీ) గౌరవ పౌరసత్వం వంటి అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలతో అలంకరించబడింది. పారిస్ లో జరిగిన యునెస్కో ప్రపంచ శాంతి సదస్సులో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రధాన వేదికలపై ఈమె ప్రదర్శనలు ఇచ్చారు. అంతేకాకుండా, యూనివర్సిటీ ఆఫ్ అలబామాలో విజిటింగ్ గెస్ట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, ప్రపంచవ్యాప్తంగా బోధనల ద్వారా కాబోయే తరాల నృత్యకారులను ఈమె తీర్చిదిద్దుతున్నారు. ఈ సెప్టెంబరులో విశాఖపట్నంలో జరగబోయే వేడుకల్లో పాల్గొని, భారతీయ శాస్త్రీయ నృత్య రంగానికి డాక్టర్ వసుంధరా దొరస్వామి అందించిన అసమానమైన సేవలను, వారసత్వాన్ని గౌరవించాల్సిందిగా కళాభిమానులను, పరిశోధకులను, ప్రజలను అకాడమీ సాదరంగా ఆహ్వానిస్తోంది.

# సాంప్రదాయ భారతీయ కళలను ప్రోత్సహించాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** సాంప్రదాయ భారతీయ కళలను ప్రోత్సహించాలని ఎంజేఎఫ్, జోన్ చైర్‌పర్సన్ లయన్ డా. సంగిశెట్టి సత్యనారాయణ అన్నారు.
గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్, శ్రీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ సంయుక్త వి ఆధ్వర్యంలో కళార్చన పేరిట శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలు ముసరాంబాగ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. సంగిశెట్టి సత్యనారాయణ పాల్గొని

**ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్**

అర్చన మిశ్రాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ కళల గొప్పతనాన్ని, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ వ్యవస్థాపకురాలు జ్యోతి శేఖర్ విలక్షణమైన కార్యక్రమాలను



నిర్వహిస్తూ.. కళలు, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆకాశవాణి ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ డా. సాంబశివరావు, జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ డా. తిప్పర్తి యాదయ్య, ఆలయ చైర్మన్ వి. పూర్ణచందర్ రావు , గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ వ్యవస్థాపకురాలు డా. జ్యోతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ం

# రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ గణేశ కృష్ణ నర్తనం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 13:** కృష్ణాష్టమి మరియు వినాయక చవితి సందర్భంగా రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో "శ్రీ గణేశ కృష్ణ నర్తనం" కార్యక్రమాన్ని నేడు చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాగ రంజని గారు, బాపి రాజు గారు భక్తి గీతాలను ఆలపించగా, అకాడమీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, శ్రీగణేశుడి దివ్య కథాంశాలను ప్రతిబింబించే అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి సినీ నటుడు కిరణ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా రాగ రంజని గారు మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో విద్యార్థులు ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా అనేక ఆకర్షణలకు లోనవుతున్నారు. విద్యతో పాటు శాస్త్రీయ నృత్యాన్ని కూడా క్రమశిక్షణ, అంకితభావంతో అభ్యసించాలి. నృత్యం ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచుతుంది" అని అన్నారు.

# విలువలు బతికితేనే బంధాలు బలపడతాయి



**ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పొన్నం కుటుంబం ఆదర్శం**

**వ్యవసాయం, రైతుకు విలువ ఇవ్వడంలో పొన్నం సత్తయ్య స్ఫూర్తిదాయకం**

**కొత్త తరానికి కుటుంబ విలువలు అందించాలి: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్,** సెప్టెంబర్ 13: ఆస్తులు తరాలకు అందుతాయి.. కానీ విలువలు తరాలను కలుపుతాయి. కుటుంబ బంధాలు క్రమంగా బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమ, ఆప్యాయత, పరస్పర సహకారంతో ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా కొనసాగుతున్న పొన్నం కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు వక్తలు కొనియాడారు. వ్యవసాయం, రైతు సంక్షేమం, మానవ సంబంధాలు, కుటుంబ విలువలకు జీవితాంతం ప్రాధాన్యత ఇచ్చిన పొన్నం సత్తయ్య గౌడ్ ఆశయాలను ఆయన కుటుంబ సభ్యులు కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. పొన్నం సత్తయ్య గౌడ్ 16వ వర్ధంతి సందర్భంగా
సందర్భంగా ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీవన సాఫల్య పురస్కారాల కార్యక్రమం విలువలకు వేదికగా మారింది.

**వ్యవసాయమే గ్రామీణ జీవనానికి ఆధారం**

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ సమాజంలో వ్యవసాయానికి, రైతుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వ్యవసాయానికి విలువనిస్తూ రైతు జీవితాన్ని గౌరవించిన వ్యక్తిగా పొన్నం సత్తయ్య నిలిచారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు బలంగా ఉండేవని, కుటుంబంలో ఎవరికైనా కష్టం వస్తే మరొకరు అండగా నిలిచేవారని గుర్తుచేశారు. పెద్దలు తమ అనుభవాలను చిన్నవారికి పంచుకోవడం, చిన్నవారు తమ సమస్యలను పెద్దలతో చెప్పుకోవడం ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గొప్పతనమన్నారు.

**బంధాలు బలహీనమైతే.. సమాజంపైనా ప్రభావం**

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతుండటంతో కుటుంబ బంధాలు బలహీనపడుతున్నాయని, దాని ప్రభావం సమాజంపైనా పడుతోందన్నారు. ఒంటరితనం, అసంతృప్తి, కుటుంబ సమస్యలు పెరుగుతున్న పరిస్థితుల్లో మానవ సంబంధాలు, కుటుంబ విలువలను కొత్త తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. పొన్నం సత్తయ్య జీవితం కుటుంబ విలువలు, మానవత్వం, వ్యవసాయం పట్ల నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.

**పొన్నం కుటుంబం.. విలువలకు ప్రతిరూపం**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పొన్నం కుటుంబంతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పుడూ ప్రేమ, ఆప్యాయతలతో అందరినీ పలకరిస్తూ ఉంటారని, కాంగ్రెస్‌లోని ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులను సోదరభావంతో కలుపుకుపోయే నాయకుడిగా ఉన్నారని చెప్పారు. పొన్నం సత్తయ్య చూపిన మార్గం, కుటుంబ విలువలు నేటికీ కుటుంబంలో కొనసాగుతున్నాయని, ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా, ప్రేమగా ఉండటం ఎంతో సంతోషాన్ని కలిగించే విషయమన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు, పరస్పర సహకారం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని, తండ్రి ఆశయాలను కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలతో పాటు పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య, శిక్షణ, అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఉన్నత చదువులు, విదేశీ విద్యకు పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. పేదలు, బలహీన వర్గాల కోసం చేస్తున్న సేవల వల్ల ప్రభాకర్‌కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, సేవాభావమే అందుకు కారణమన్నారు.

**'జై తెలంగాణ' నినాదం నుంచి మంత్రి స్థాయికి**

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. యువజన కాంగ్రెస్‌లో పోరాట స్ఫూర్తిని నింపి, ఎక్కడ ఉద్యమం జరిగినా ముందుండేవారని తెలిపారు. పార్లమెంట్‌లోనూ బలంగా 'జై తెలంగాణ' నినాదాన్ని వినిపించారని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తి, ప్రజల పట్ల నిబద్ధతలో పొన్నం సత్తయ్య విలువల ప్రభావం కనిపిస్తోందన్నారు.

**రైతు గౌరవమే నాకు దక్కిన గౌరవం**

వ్యవసాయ పురస్కార గ్రహీత, వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి మాట్లాడుతూ తనకు దక్కిన పురస్కారం వ్యక్తిగత గౌరవం కాదని, తెలంగాణ రైతులకు దక్కిన గౌరవమన్నారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని, చిన్ననాటి నుంచే వ్యవసాయంతో అనుబంధం ఉందన్నారు. రైతుల అప్పులు, ప్రకృతి వైపరీత్యాలు, కౌలు రైతులు, చిన్న రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రస్తావించారు. రైతులు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని, రైతు సంఘాలు, ఎఫ్‌పీవోల ద్వారా తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.

**ఐదో ఏడాది నుంచి వ్యవసాయానికీ పురస్కారం**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం ప్రతి ఏడాది వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారిని గుర్తించి సత్కరిస్తున్నామని తెలిపారు. గత ఏడాది వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనతో ఈ ఏడాది నుంచి వ్యవసాయ రంగాన్ని కూడా పురస్కారాల్లో చేర్చామని చెప్పారు. వ్యవసాయ రంగంలో రైతుల సమస్యల కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం పోరాడుతున్న ఎం. కోదండరెడ్డిని ఎంపిక చేసినట్లు తెలిపారు. సాహిత్య రంగంలో వెలిచాల కొండల్‌రావు, జానపద కళారంగంలో గొట్టె కనకవ్వలను సత్కరించారు. ఒక్కొక్కరికి జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పురస్కారాన్ని అందించారు.

**తల్లిదండ్రులు ఇచ్చేది ఆస్తి కాదు.. విలువలు**

తల్లిదండ్రులు పెద్దగా చదువుకోకపోయినా తమకు విద్య, క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పించారని పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తమకు వ్యవసాయం విలువ, రైతు కష్టం తెలుసునని పేర్కొన్నారు. తండ్రి పేరుతో కార్యక్రమాన్ని కొనసాగించడం ద్వారా ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ ఉద్దేశమన్నారు.

**తండ్రి కష్టం.. పిల్లల విజయాలుగా**

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పొన్నం సత్తయ్య తన జీవితాన్ని వ్యవసాయంతో పాటు పిల్లల భవిష్యత్తు కోసం అంకితం చేశారని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యవసాయ పనులు చేస్తూనే పిల్లలను ఉన్నతంగా చదివించాలనే దూరదృష్టితో వ్యవహరించారని తెలిపారు. ఆయన ముగ్గురు కుమారులు వివిధ రంగాల్లో రాణించడం తండ్రి కష్టం, విలువలకు ప్రతిఫలమన్నారు.

**ఆస్తులకంటే విలువలే గొప్ప వారసత్వం**

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే గొప్ప వారసత్వం ఆస్తులు కాదని, మంచి ఆలోచనలు, ధైర్యం, విలువలు, కష్టాలను ఎదుర్కొనే శక్తి అని అన్నారు. కుటుంబం ఇచ్చే మానసిక బలం కష్టకాలంలో ఎంతో అవసరమని చెప్పారు. కుటుంబాల్లో ప్రేమ, గౌరవం, సహకారం పెరిగితే సమాజంలోనూ శాంతి, సామరస్యం పెరుగుతాయని అన్నారు.

**ప్రతిభకు గుర్తింపు.. సమాజానికి స్ఫూర్తి**

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులతో పాటు సంస్కారం, సంప్రదాయం, సానుభూతి, మానవత్వాన్ని అందిస్తారని అన్నారు. ప్రస్తుతం మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయని, కుటుంబ కలహాలు, హింస పెరుగుతున్న పరిస్థితుల్లో తల్లిదండ్రుల పట్ల ప్రేమ, గౌరవం, బాధ్యత మరింత అవసరమని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ పొన్నం సత్తయ్య మానవ విలువలు, మానవ సంబంధాలు, కుటుంబ విలువలకు ప్రతీక అని అన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను తరతరాలకు అందించాలనే ఉద్దేశంతో పురస్కారాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.
సాహిత్య పురస్కార గ్రహీత వెలిచాల కొండల్‌రావు మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం, అభిప్రాయాలు, ఆలోచనలకు ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. భిన్నమైన భావాలు, సిద్ధాంతాలకు చెందిన వ్యక్తులు ఒకే వేదికపై కలవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు.

**విలువలకు వేదికగా.. సేవలకు గుర్తింపుగా**

పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాలు--2026లో వ్యవసాయ రంగానికి ఎం. కోదండరెడ్డి, సాహిత్య రంగానికి వెలిచాల కొండల్‌రావు, జానపద కళారంగానికి గొట్టె కనకవ్వలను ఎంపిక చేశారు. ఒక్కొక్కరికి జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పురస్కారం అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమాయాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పొన్నం కుటుంబ సభ్యులు, అభిమానులు, సాహిత్య, కళా, వ్యవసాయ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136